నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
ఆదివారం సెప్టెంబర్ 01, 2024

ఓటర్ల జాబితా ఆన్‌లైన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

-జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

ఓటర్ల జాబితాను ఆన్‌లైన్లో నమోదు చేసి నిర్ణయించి సమయం లోపల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ రామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ ఎలక్షన్ కమిషన్ నుంచి అందించిన ఓటర్ల జాబితాను మూలంగా చేసుకొని ప్రతి ఓటరును



ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఓటర్ల జాబితా నుండి తొలగించడం కానీ, ఓటర్లను ఆన్లైన్ చేయకుండా వదిలేయడం చేయకూడదని హెచ్చరించారు. వచ్చే నెల 6న గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితాను పబ్లిష్ చేస్తామని అన్నారు. ఓటర్ల జాబితా ప్రదర్శన అనంతరం సందేహాలు ఉన్నవారు గ్రామపంచాయతీని సందర్శించాలని తెలిపారు.గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షాల ప్రభావం వలన ప్రజలను అప్రమత్తంగా ఉండి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే రీతిలో ప్రజలకు అవగాహన అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గత రాత్రి కురిసిన వర్షానికి నీరు నిల్వ ఉండి సముద్రాన్ని తలపించడం గమనించిన సీఈవో కార్యాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీఓ సునీల్‌తో మాట్లాడి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని హెచ్చరించారు. కార్యాలయానికి ఆలస్యంగా వచ్చిన ఎంపీడీవోతో సహా ముగ్గురు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలను చేపట్టి ఒకరోజు వేతనాన్ని నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో ఈగల భారతి, పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వరుణ్, రాంబాబు, సురేష్, దోమల రజిత, అనిత, బాలుతో పాటు ఆఫీస్ సబార్డినేట్స్ వనమ్మ, రమేష్, షఫీ ఉన్నారు.

అనుమతి లేకుండా వైద్యం చేస్తే చర్యలు

డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ గోపాల్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ గోపాల్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మెడికల్ షాపులను, ఆర్ఎంపిలు నిర్వహిస్తున్న ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..



ఆర్ఎంపి వైద్యులు, మెడికల్ షాప్ నిర్వాహకులు పరిమితి మించి వ్యవహరించవద్దని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరకు మండలంలో ప్రజలు ఎలాంటి విష జ్వరాలకు, డెంగ్యూ, చికెన్ గునియా తదితర సీజనల్ వ్యాధులకు గురి కాలేదని తెలిపారు. ప్రజలు ఎలాంటి అస్వస్థతకు గురైన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఆయనతోపాటు స్థానిక వైద్యురాలు వనజ, డాక్టర్ మోహన్ సింగ్, డెమో అనిల్ కుమార్ ఉన్నారు.

కీటకజనిత వ్యాధులను నియంత్రించాలి

డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె వెంకటరమణ

నవతెలంగాణ-వరంగల్

కీటక జనత వ్యాధులను నియంత్రించాలని డిఎంహెచ్వో డాక్టర్ కే వెంకటరమణ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ ఎస్ఆర్ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉర్సు గుట్ట వద్ద నమోదైన డెంగ్యూ వ్యాది .గ్రస్తుని గృహాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలు సుకు న్నారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ, జి డబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో దోమల నిర్మూలనకు చేపడుతున్న ఆంటీ లార్వల్ ఆపరేషన్ లను, పైరిత్రం స్ప్రే పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. జ్వర పీడిత ప్రాంతాలలో సాయంకాలం తప్పనిసరిగా ఫాగింగ్ చేయించాలని జిడబ్ల్యూఎంసి సిబ్బంది సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం కీటక జణిత వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, బల్దియా ఆరోగ్య పర్యవేక్షకులు మధుకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలలు అకాడమిక్ ప్లానింగ్‌తో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి కషి చేయాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. శనివారం నాడు వరంగల్ పట్టణంలోని పలు ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళా శాలల ప్రత్యేక తనిఖీ నిర్వ హించారు. కార్పోరేట్, రెసిడెన్షియ కళా



శాలల్లో ఇంటర్ సిలబస్‌తో పాటు ఐఐటి, ఎప్సెట్, నీట్ తదితర పరీ క్షలకు శిక్షణ ఇస్తున్నారని, అన్ని విద్యా సంస్థల మాదిరిగా ప్రైవేటు కళాశాలల్లో సైతం ప్రత్యేక నైపుణ్య శిక్షణకు అధ్యాపకులను నియమించి విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లకు దిశానిర్దేశం చేస్తూ, వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యా ర్థులను తగు రీతిలో సత్కరించాలని, కళాశాలల్లో నిర్వహించబడుతున్న తరగతులను, కార్యాలయ పనితీరును తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు నిర్దేశించిన సూచనల మేరకు కళాశాల విధులు నిర్వర్తించాలని సకాలంలో సిలబస్ పూర్తి చేయుటకు గాను తగు బోధనా సిబ్బంది నియామకం చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ఇంటర్ తరగతుల తోపాటు పోటీ పరీక్షల్లో సైతం శిక్షణ ఇస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని ఆదేశించారు. కళాశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం యాజమాన్యాలు కషి చేయాలని అన్నారు. మారుతున్న కాలానికి తగి నట్లు అధ్యాపకులు తమ బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు గాను ఆడియో, వీడియోల మాధ్యమంగా బోధనా పద్ధతులకు సిద్ధపడాలని అన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన ప్రయో గశాలలు, గ్రంథాలయం తదితర మౌళిక సదు పాయాలను పరిశీలించి విద్యా ప్రమాణాల మెరు గుదలకు కషి చేయాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

10రోజుల్లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం సంపత్‌రావు

నవతెలంగాణ-ములుగు

10 రోజుల్లో మహిళాశక్తి క్యాంటీన్ ఏర్పాట్లు పూర్తీ చేయాలని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం సంపత్‌రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పట్లను ఆయన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్, ఏపీడి బాల



స్వామి, డిపిఎం సతీష్, గోవింద్ చవాన్, ఏపిఎం పాషాలతో కలిసి పరిశీలించారు. చింతలపల్లి గ్రామానికి చెందిన వెలుగు జ్యోతి గ్రామైఖ్య సంఘం, వర్షిత సంఘ సభ్యురాలైన ఎనగందుల విజయ కు క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు గుర్తించారు. పనులు త్వరితగతిన పూర్తీ చేసి, క్యాంటీన్ ప్రారంభించాలని సూచించారు.వీరికి స్త్రీ నిధి నుండి రూ.1లక్ష 20వేలు, సీఐఎఫ్ నుండి 1లక్ష రూపాయల రుణం అందిస్తున్నట్లు తెలిపారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తక్షణ స్పందన నిమిత్తం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాధితులు కంట్రోల్ రూమ్‌లోని టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1115 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. బాధితులకు అండగా ఉండేందుకు కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది 24గంటల పాటు అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.

ములుగు : ములుగు జిల్లా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రజలు ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు.

ఆన్‌లైన్ కావట్లేదు.. లబ్ధి చేకూరట్లేదు

ప్రజాపాలన దరఖాస్తుదారుల వెతలు
సైట్ ఓపెన్ కాని దుస్థితి
గ్రేటర్ వరంగల్‌లో పదివేల దరఖాస్తులు పెండింగ్
ఎదురుచూస్తున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ పరిధిలో మొదటి దపాలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకొని వారు రెండో దపాలో ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయగానే లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటున్నారు. మూడు నెలల నుండి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎప్పుడు ఆన్లైన్ నమోదు అవుతాయో ఎప్పుడు లబ్ధి పొందుతామోనని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వంమాత్రం ప్రజాపాలన దరఖాస్తులను తీసుకోమంటుంది తప్ప ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి కనీసం సైట్ ఓపెన్ కాక పోయేసరికి సుమారుగా 10,000దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని సమాచారం. ఇంతమంది దరఖాస్తుదారులు ఆన్‌లైన్ నమోదు పోయేసరికి సంక్షేమ పథకాలు పొందకపోయేసరికి దరఖాస్తుదారులు గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ కార్యాలయం



చుట్టూ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబాలు ప్రజాపాలన దర ఖాస్తులు చేసుకున్నప్పటికీ మూడు నెలలు అయి నప్పటికీ ఇంకాఅమలుకు నోచనిదుస్థితి నెలకొంది.

అమలుకునోచని మహాలక్ష్మి పథకం

శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ఇళ్లలో వాడే 200యూనిట్ల కరెంటు కొంత మందికి మొదటి దఫాలో దరఖాస్తు చేసుకున్న వారికి అమలు అవుతున్నప్పటికీ, చాలామందికి మాత్రం అమలు కావటం లేదు. రెండో దఫాలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న పదివేల మంది లబ్ధిదారులకు మాత్రం ఇప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి కూడా నోచుకోవడం లేదని నిరుపేదలైన లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తు చేసి మూడు నెలలు అవుతుంది : లక్ష్మీ

రెండో దఫాలో మూడు నెలల క్రితం ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్నాను. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. కార్యాలయానికి పలుమార్లు వచ్చి ఇక్కడ సిబ్బందిని అడిగితే ఇంకా ఆన్‌లైన్ నమోదు చేయడానికి సైట్ ఓపెన్ కావట్లేదని చెప్తున్నారు.

సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తున్నాం : సరిత

సంక్షేమ పథకాలు వస్తాయని జనవరిలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్నాం, కానీ ఇప్పటికీ అమలు కావడం లేదు. గ్యాస్ సిలిండర్ రూ.500కు ప్రభుత్వం ఇస్తదని చెప్పింది. కానీ ఇప్పటికీ అమలు కావట్లేదు. గ్యాస్ సిలిండర్‌కు రూ.920 చెల్లిస్తున్నాం. అకౌంట్లో పడతాయని చెప్తున్నారు తప్ప ఇంతవరకు తమకు అకౌంట్లో జమ కావడం లేదు.

గురుకులాలు..విద్యార్థుల భవిష్యత్తుకు నిలయాలు

నవతెలంగాణ ఎఫెక్ట్

- విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- అస్తవ్యస్తంగా మరుగుదొడ్ల నిర్వహణ
- ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి
- నవతెలంగాణ కథనానికి స్పందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది.. సీఎం రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాలల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు అని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా 'గురుకులంలో అలంకరణప్రాయంగా నిఘా నేత్రాలు', 'రాయపర్తి గురుకులంలో గందరగోళం' అనే కథనాలను నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితం కావడంతో స్థానిక ఎమ్మెల్యే స్పందించారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి





విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్స్‌ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్స్‌లో మినిమం మెయింటెనెన్స్ లేదని, డస్ట్ బిన్స్ చూద్దామన్న కనిపించడం లేదని ప్రిన్సిపాల్, నిర్వాహకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, ఆర్వో మినరల్ ప్లాంట్ ను పరిశీలించారు. సాయంత్రం విద్యార్థులకు పెట్టే భోజనాన్ని మధ్యాహ్నం సమయంలో ఎందుకు వండారు ? అని ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న సమయంలో విద్యార్థినిలకు వేడివేడి భోజనాన్ని అందించాలన్నారు. హాస్టల్లో పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల మధ్య జరుగుతున్న గొడవలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరిది తప్పైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సానిటేషన్ టెండర్, ఫుడ్ టెండరులను రద్దు చేసి కొత్త టెండర్లను నిర్వహించడానికి ఉన్నతాధికారులతో మాట్లాతామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ హాస్టల్లో కనీసం మెయింటెనెన్స్ లేదని వ్యాఖ్యానించారు. హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినిలను తమ సొంత పిల్లలుగా భావించి వారికి కనీస సౌకర్యాలను అందించాలన్నారు. విద్యార్థినిల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. హాస్టల్ నిర్వహణ ఆహారం, తాగునీరు వంటి కనీస సౌకర్యాల మెయింటెనెన్స్ అత్యంత దరిద్రంగా ఉందన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మరి అస్తవ్యస్తంగా ఉందని వాటిని ఉపయోగిస్తున్న విద్యార్థినిలను చేతులెత్తి మొక్కలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే మెయింటెనెన్స్ డబ్బుల విషయాల గురించి ఆరా తీసి చర్యలు తీసుకుంటా అన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు, గతంలో జరిగిన టెండర్ల వ్యవహారాన్ని పరిశీలించి ఒక నిర్ణయానికి రావడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండే విద్యార్థినిల పట్ల హాస్టల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు ప్రేమతో ఉంటూ వారికి విద్యా బుద్ధులు నేర్పాలని సూచించారు. వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గబ్బెట బాబు, ఎండి అఫ్రోజ్ ఖాన్, ఎండి మహమూద్, కోతి కళ్యాణ్,గౌస్ ఖాన్ తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు

జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో డీసీపీ రవీందర్‌తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న వారిని గుర్తించి వారి పేరెంట్స్ సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాత కౌన్సెలింగ్ ఇప్పించాలన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్‌కు సూచించారు. జిల్లాలో ఎలాంటి గంజాయి సాగు లేదని, ఫారెస్ట్ రేంజ్ అధికారి వెల్లడించారు. ఈ సమావేశంలో ఏసీపీ నర్సంపేట కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, అసి స్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీ సర్ సందీప్, డ్రగ్ కంట్రోల్



ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను శనివారం జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కేజీబీవీ, జడ్పిఎస్ఎస్, ఎంపీపీఎస్, అంగ న్వాడీలతో పాటు పల్లెదావఖానాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉండే వసతి గృహాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు రావాల్సిన పిల్లలు ఎక్కువ సంఖ్యలో రాకపోవడంపై ఆగ్రహం



వ్యక్తం చేశారు. అంగన్వాడీలో హాజరు శాతాన్ని పెంచాలని ఆదేశించారు. పాఠశాలలను తహసీల్దార్, ఎంపీడీవోలు తరచూ తనిఖీలు చేస్తూ, పాఠశాల పరిస్థి తులపై నివేదికలు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టి డాక్టర్లు పల్లె దావఖానాలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ సత్యనారాయణతో పాటు ఆయా పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు, మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

నవతెలంగాణ-ములుగు

మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టనీ సహాయ కార్మిక అధికారి వినోద,మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన ఒక మహా ఉద్యమం కావాలనీ జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో ములుగు మండల ఇంచార్జ్ కౌన్సిలర్ టీ సంధ్య అధ్యక్షతన శనివారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా సహాయ కార్మిక అధికారి వినోద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు అని అన్నారు. సమాజం ఎంత నాగరికంగా అభివద్ధి చెందుతున్నప్పటికీ సమాజ



వినాశనం కూడా అంతే వేగంతో మన మధ్యలో మత్తు, మాదక ద్రవ్యాల రూపంలో పొంచి ఉందని అన్నారు. ఆధునికత మాటున యువత పెడదారులు పట్టడం కూడా సమాజాన్ని ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తుందని అన్నారు. యువత సత్ప్రవర్తన తో ఉంటూ చెడు వ్యాసనాలకు దూరం గా ఉంటూ ఎంచుకున్న లక్ష్యం వైపు ఎదగాలని అన్నారు.అనంతరం ములుగు సిడిపిఓ శిరీష మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలని, మత్తు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని, చక్కటి ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటూ ఈ సమాజానికి బలమైన శక్తి గా యువత ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ములుగు ప్రిన్సిపాల్ శ్రీమతి భగవద్గీత మాట్లాడారు. సాంస్కృతిక సారథి కళాకారుడు రేలా విజయ్ మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు ఆలోచన కలిగేలా తన పాటలతో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము పరిరక్షణ అధికారి ఎన్ హరికష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామారావు, అధ్యాపక సిబ్బంది, డిసిపియు సిబ్బంది సుమన్, రాజు, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రజిని, సూపర్వైజర్ విక్రమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి

నవతెలంగాణ-ములుగు

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు ఒక లక్ష రూపాయలు ఇచ్చి రిటైర్మెంట్ చేయాలని ఈ విషయంలో మంత్రి సీతక్క మాట నిలబెట్టు కోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ములుగు లోని క్యాంపు కార్యాలయంలో పంచా యతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి



ధనసరి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో గత ప్రభుత్వంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా అనేక ధర్నాలు పోరాటాల ఫలితంగా మంత్రి సీతక్క రెండు లక్షల రూపాయలకు రిటైర్మెంట్ పెంచుతామని చెప్పారు. కానీ ఆచరణలో పాత జీవో ప్రకారం టీచర్ కు ఒక లక్ష రూపాయలు, ఆయాకు 50,000 మాత్రమే అకౌంట్ లో వేస్తున్నారని అన్నారు. ఇలా అయితే సీతక్క మాట తప్పినట్టేనని ఆయన అన్నారు. మంత్రి సీతక్క డిడబ్ల్యూఓ కి ఫోన్ చేసి యూనియన్ నాయకులు లేవనెత్తుతున్న సమస్యలు పరిష్కరించాలని ఆమెను ఆదేశించారు.కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమ్మక్క, కే సరోజన, పద్మ రాణి, ధనలక్ష్మి, రుక్మిణి, పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే వైద్యం అందించాలి

జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడిఏ)

ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం, వైద్యులు నిబంధనలకు లోబడి రోగులకు చికిత్సలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య అన్నారు. శనివారం మండల కేంద్రం లోని అపోలా, తేజ వెన్నెల ఆస్పత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనం తరం అప్పయ్య మాట్లాడుతూ ఈనెల 29న ఆరోగ్య



శాఖ మంత్రి దామో దర నరసింహ, హెల్త్ సెక్రటరీ సీజనల్ వ్యాధుల దష్టి పెట్టాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. గతంలో ఈ రెండు ఆస్పత్రుల్లో తనిఖీ చేసిన సమయంలో ఐదుగురి పేషెంట్లకు సెలైన్లు ఎక్కించడం గమనించి వారికి ఇస్తున్న చికిత్స గురించి సిస్టర్ అడిగి తెలుసుకోగా వంద ఎంఎల్ ఎన్ఎస్ ఐజెడ్ సిఫా పెరజోన్ అనే హైయర్ యాంటిబయాటిక్ ఎక్కిస్తుండడం గమనించి ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఒకవేళ హై డ్రగ్స్ ఇస్తే వ్యాధి నిరోధకశక్తిని తగ్గించి వారు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. స్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ల్యాబ్ టెస్టుల రేట్లు, ఓపి ఫీజు వివరాల పట్టిక లేకపోవడంతో షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు.

ఎస్సీ కాలనీలో లార్వా సర్వే

మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో గల 15ఇళ్లలో సిబ్బందితో కలిసి లార్వా సర్వే చేపట్టినట్లు అప్పయ్య తెలిపారు. 10 ఇళ్లల్లో గల చిన్న చిన్న ప్లాస్టిక్ మగ్గులు, దంచుకునే రోళ్ళల్లో కుండల్లో లార్వా కనిపెట్టి ఇంటిలోని కుటుంబ సభ్యులందరికీ అవగాహన కల్పించారు.గ్రామపంచాయతీని సందర్శించి తరచుగా ఫాగింగ్ చేస్తున్నారా లేదా లాస్ట్ ఫాగింగ్ ఎప్పుడూ చేశారని అడగగా ఆగస్టు 16వ తేదీన చేసినట్టు రికార్డులు చెబుతున్నాయన్నారు. మళ్లీ చేయించేలా చూడాలని డాక్టర్ సుమలతను ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ సుమలత, డాక్టర్ అన్విత పాల్గొన్నారు.

నేడు పెన్షన్ విద్రోహ దినం

సిపిఎస్ రద్దుకు అన్ని సంఘాల మద్దతు
సిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాల్ని వ్యతిరేకిస్తూ నిరసన
జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ సంఘాల జేఏసీ

నవతెలంగాణ-ములుగు

సిపిఎస్ రద్దు కోసం పోరాడాలని, సెప్టెంబర్ 1పెన్షన్ విద్రోహ దినం ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం నుండి మొదలయి ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా మళ్లీ గాంధీ విగ్రహం వరకు జరిగే నిరసన ర్యాలీ లో సంఘాలకు అతీతంగా పాల్గొ నాలని ములుగు జిల్లా ఉద్యోగ ఉపా




ధ్యాయ సంఘాల జేఏసీ శనివారం పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఉద్యోగ ఉపా ధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సంక్షేమ భవన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ మడుగూరి నాగేశ్వరరావు, జేఏసీ జాయింట్ కన్వీనర్ ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, కో కన్వీనర్లు అన్నవరం రవికాంత్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, మంకిడి రవి ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు, సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఫాల్తియ సారయ్య, ఏంఈఎస్ఏ జిల్లా జనరల్ సెక్రెటరీ మక్బూల్ పాషా లు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిరసన తెలియజేయడానికి ఉద్యోగులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులు వీరాస్వామి, మహి పవన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు విద్యా హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బండారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన



సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి , మోటార్ వెహికిల్ చట్టాల గురించి, ర్యాగింగ్ నిరోధక చట్టం, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వీరేశ్వర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్త్వం పెంచుకోవాలి : కేయూ రిజిస్ట్రార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హేతుబద్ధంగా, తార్కికంగా ఆలోచించాలి, ప్రశ్నించేతత్త్వం పెంచుకోవాలి అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు నిర్వహించిన 'ఓరియంటేషన్ కార్యక్రమం' లో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, తల్లితండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్‌కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ కళాశాల గురించి వివరించారు. వారంరోజుల పాటు బ్రిడ్జ్ కోర్సులు, వ్యక్తిత్వ వికాస తరగతులు, ఇతరఅంశాల బోధన ఉంటుందని తెలిపారు. అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి కళాశాల లో ఉన్న వివిధ అకాడమిక్ అంశాలు, మౌలిక వసతులు వివరించారు. సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రాంగణ నియామకాల విషయాలలో అవలంబించ వలసిన విషయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

12 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎస్సీ సామాజిక వర్గంలోని మాదిగలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాతిమా నగర్ బాలవికాస కేంద్రంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు మైసా ఉపేందర్ అధ్యక్షతన శనివారం అన్ని రాజకీయ పార్టీ నాయకులు, అన్ని ప్రజా, కులసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అధితులుగా పాల్గున్న మాజీ మంత్రివర్యులు తాటికొండ. రాజయ్య, మాజీ యస్.సికార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్. మారేపల్లి. సుధీర్ కుమార్ లు మాట్లాడుతూ, యస్.సి. వర్గీకరణకు, సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ ఉద్యోగ నోటిఫికేషన్ లలో మాదిగలకు అన్యాయం జరగకుండా వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని మాదిగలకు ఉద్యోగ, విద్యా, రాజకీయ రిజర్వేషన్లు 12శాతం పెంచి అమలు చేయాలని వక్తలు ప్రశంగించినారు.ఈ కార్యక్రమంలో బొట్ల భిక్షపతి మాదిగ, టి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జనగాం నర్సింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు గోవిందు నవీన్‌కుమార్, వీరాస్వామి, బండ శ్రీనివాస్, జన్నుమధు, గంగారపు అమృతరావు, అరూరి రంజిత్, పరం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రపంచంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలకం



నవతెలంగాణ-సుబేదారి

అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కీలక పాత్రను పోషిస్తుందని హెచ్‌ఎం ఆర్. శ్యామ్ కుమార్ అన్నారు. హనుమ కొండ ఉన్నత పాఠశాల, జాతీయ సైన్స్ దినోత్సవం 2024 వేడుకలు విద్యార్థులను శాస్త్ర సాంకేతికరంగాల్లో రాణించేలా ప్రోత్సహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ సైన్స్ సంబంధిత కార్యకలాపాలు ,పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కృషి ,విజయాలను గుర్తించి బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సైన్స్ సెంటర్ ఫీల్డ్ అసిస్టెంట్ కంబాల, రామునాయక్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ పేరు మీద మొక్కలు నాటుదాం

నవతెలంగాణ-దామెర

అమ్మ పేరు మీద మొక్కను అని మండల ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్ మంజుల, ఎస్సై కొంక అశోక్ పండ్ల మొక్కలను నాటి ప్రారంభించారు. పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలో అంగన్వాడి ఆధ్వర్యంలో ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత గురించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి తెలిపారు. ప్రజల్లో పోషక లోపం లేకుండా చిరుధాన్యాలపై పోషణ ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో అందరిని భాగస్వామ్యం చేస్తూ గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, వాణి, కోమల, జ్యోతి, పుష్పలీల, రజిత తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల నగర సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటలో శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని పత్తిపాకకు భజనమండలి సభ్యులు నగర సంకీర్తన చేశారు. భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, గిద్దెమారి సురేష్, నీల రంగారెడ్డి, శివాజీ, పొట్టకారి వికాస్, తడక సదానందం, ముల్కనూరు సంజయ్, మొగిలి, మహేందర్, వెంకటేష్, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, రమేష్, శివకష్ణ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పురుషోత్తం అన్నారు. జేవీవీ ధర్మసాగర్ ఆధ్వ ర్యంలో విలీన గ్రామమైన ఉనికిచెర్లలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ ప్రతి ఒక్కరికి పర్యావరణం అనే అంశంపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఉపాధ్యాయుడు గోపాల్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యాశాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కీలకోపన్యాసం చేశారు. నేటి సమాజంలో ఆరోగ్యకరమైన పర్యావరణం అభివృద్ధి చెంది అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలనే రానున్న సమాజాన్ని మనం కాపాడిన వారిమి అవుతామ న్నారు. పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత ఇప్పటికే మన వ్య క్తిగత రోజువారి చర్యలతో అతివృష్టి, అనావృష్టి కారణంగా ఎన్నో ప్రమాదా లను ఎదుర్కొంటున్నామని దీని ప్రభావం రానున్న తరాలపై భారంగా మారుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట

రాఖీ పండుగకు భార్య పుట్టింటికి వెల్లగ, భార్యను తీసుకెళ్లడానికి భర్తను భార్య తరపు బంధువులు దూషించడంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం గణపురం మండలం వీరయ్యపల్లికి చెందిన బుర్ర సతీష్ భార్య విజయ రాఖీ పండుగకు సోదరుడికి రాఖీ కట్టడానికి తన అమ్మగారిల్లు పెద్దకొడపాక గ్రామానికి వెళ్ళింది. రాఖీ పండుగ తర్వాత తన భార్య విజయను తీసుకెళ్లడానికి సతీష్ తన అత్తవారిం టికి రాగా, భార్య విజయ, అత్త మామయ్య మూల వనమాల నరసయ్య, తోటి అల్లుడు తడక రాజు, వదిన మంజుల, బామ్మర్ది భార్యశ్యామల, సతీష్‌ను అసభ్యకరంగా తిట్టడంతో మనస్థాపం చెంది పురుగుల మందు సేవించాడు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. గణేష్ తల్లి బుర్ర రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ భూమి కేటాయించాలని వినతి

నవతెలంగాణ-వేలేరు

పందుల పెంపకందారుల సహకార సంఘాలకు ప్రభుత్వ భూమి కేటాయించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దారుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులిచేరూ సారయ్య, సభ్యులు సింగసారం సంపత్ , సింగసారం రమేష్ , సింగసారం సారయ్య లోకిని రాజశేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- నయీంనగర్

సెప్టెంబర్ 27, 28వ తేదీల్లో పింగళి కళాశాల చరిత్ర విభాగంలో జరిగే జాతీయ సదస్సు బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చరిత్ర విభాగాధిపతి, సదస్సు కన్వీనర్ డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ 12వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం వరకు తెలంగాణలోని సమాజం, ఆర్థిక పరిస్థితులు, సాంస్కృతిక అంశాలపై ఈ సదస్సు జరగనుందన్నారు. ఈ జాతీయ సదస్సుకు వివిధ రాష్ట్రాలకు చెందిన చరిత్ర అధ్యాపకులు, ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ మా కళాశాలలో చరిత్ర విభాగంలో ఈ జాతీయ సెమినార్ జరగడం ఆనందకరమని, సదస్సు విజయవంతానికి చరిత్ర విభాగానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ డి.సురేష్‌బాబు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి



- ఈనెల 3న కలెక్టరేట్ ముందు ధర్నా
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సభ్యులు పోతినేని

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణ విముక్తులను చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదే వరెడ్డిఅధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పోతినేని సుదర్శన్‌రావు, జూలకంటి రంగారెడ్డిలు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం. రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని, ప్రతి రైతుకూ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సాంకేతికపేరుతో కాలయాపన చేయకుండా, అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేసి, తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. రూ.2 లక్షల రుణమాఫీ అనేది సాహసోపేతమైన నిర్ణయమని, దాన్ని తాము స్వాగతించామన్నారు. తొలుత ప్రతి రైతుకూ రూ.2లక్షలు అని చెప్పిన ప్రభుత్వం తర్వాత రైతు కుటుంబానికి అని మాట మార్చిందని, అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదన్నారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు నష్టపోతు న్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా జమచేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణం తీసుకున్న ప్రతి రైతుకు రు ణమాఫీ వర్తింపచేయాలని వారు డిమాండ్ చేసారు. డిమాండ్ల సాధనకోసంసెప్టెంబర్ 3న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ధర్నాకు రైతులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జి.రాములు, డి.తిరుపతి, కే.లింగయ్య, దీప పాల్గొన్నారు.

ప్రజలే గద్దరన్న వారసులు

- గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు పో రాడిన గద్దర్ అన్నకు నిజమైన వారసులు పీడిత ప్రజలేనని గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ అన్నారు. గద్ద రన్న విగ్రహ ప్రతిష్టాపన కమి టీ చైర్మన్ కొంద్ర నర్సింగరావు అధ్యక్షతన శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో జరిగిన గద్దరన్న ప్రథమ వర్ధంతి లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి కోసం తుదివరకు త్యాగపూరిత పోరాటం చేసిన గద్దరన్న విగ్రహాలను, స్మృతి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రజాపాలన కొన సాగిస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వంపై ఉందని అన్నారు. గద్దరన్న స్ఫూర్తితో చెట్టుపుట్టతో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల రక్షణ కోసం, అణగారిన ప్రజల హక్కుల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు సంగంరెడ్డి పృథ్వీరాజ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలను, వారి కష్టాలను అర్థం చేసుకున్న మహా నాయకుడు గద్దరన్న అని, పేద ప్రజలకు పెద్ద అండగానున్న గద్దరన్న లేకపో వడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటన్నారు. త్యాగానికి ప్రతిరూపమైన గద్దర న్న తన భార్య, బిడ్డ, కొడుకు గురుంచి ఆలోచన చేయకుండా ప్రజల కోసమే పని చేసి అమరజీవిగా నిలిచారన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ పుట్టుక, చావుతనది బతుకంతా ప్రజల పక్షాన నిలబడి కలబడి పోరాటం చేసిన గద్దర్ చరిత్రను వివరంగా నమోదు చేసి ప్రజలకు అందించాలన్నారు. వరంగల్ కేంద్రంగా జరిగిన ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న గద్దరన్న స్మృతి కోసం బాగంగా వరంగల్‌లో రెండెకరాల్లో గద్దరన్న స్మృతివనం, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యే, మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విముక్త చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ అన్నను, గద్దర్ చరిత్రను చంపాలని, రూపుమాపాలని చూస్తున్నారని, ఏ పార్టీ కోసం ఆయన తన సర్వస్వాన్ని త్యాగం చేశాడో ఆ పార్టీ నేడు గద్దర్ అన్నను స్మరించుకోవడం లేదని, ఆ పార్టీ అనుబంధ సంఘాలు, ఆయన పని చేసిన విభాగం కూడా గద్దర్ అన్న యాది సభలు పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సరిత, సిఎల్ యాదగిరి, సాయిని నరేందర్, సుంకరి భిక్షపతి, పటేల్ వనజక్క, సోమ రామమూర్తి, సాయిని నరేందర్, నున్న అప్పారావు, తాడిశెట్టి క్రాంతి కుమార్, మచ్చ దేవేందర్, బండి మొగిలి, చింతకింది కుమారస్వామి, నలిగింటి చంద్రమౌళి, సాగర్, సింగారపు అరుణ, వెంగళ్ రెడ్డి, రాంబ్రహ్మం, మన్నె బాబురావు, గాజుల గోవర్ధన్, చుంచు రాజేందర్, దూడల సాంబయ్య, కేడేల ప్రసాద్, మదుపాక ఎల్లయ్య, ఇమాన్యుల్, అశోక్‌లు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు నిర్వహించుకుందాం

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూ



నవతెలంగాణ-నయీంనగర్

పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూ అన్నారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ట్రై సిటీ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో సెంట్రల్ జోన్ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవ రాత్రులు నిర్వహించే నిర్వాహకులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారులు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందు కోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజి స్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

దరఖాస్తు చేసుకున్న అనంత రం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మం డపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం,లక్కీ డ్రాలు నిర్వహిం చడం, అసభ్యకరమైన నత్యాలు ఏర్పాటు, అన్యమ తస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం నిషిద్ధమన్నారు. మండపాల్లో ఏదైనా అనుమా నాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తిరుమల్, నందిరాం నాయక్ తో పాటు స్పెషల్ బ్రాంచ్, స్థానిక ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

రెగ్యులర్ ఎంఈఓను నియమించాలని నిరసన



నవతెలంగాణ-పరకాల

మండల కేంద్రంలో ఎంఈవో అందుబాటులో లేకపోవడంతో విద్యారంగ సమస్యల పరిష్కా రానికి ఇబ్బందులు ఏర్పడు తున్నాయని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ మహేందర్ ఆధ్వర్యంలో శనివారం ఎంఈవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మండల ఎంఈఓ గా విధులు నిర్వర్తిస్తూ అదనంగా నాలుగు మండలాల ఇన్చార్జిగా ఉండడంతో ఏ మండల విద్యాశాఖ కార్యాలయానికి వెళ్ళినా ఎంఈఓఅందుబాటులో లేకపోవ డంతో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం చాలా ఇబ్బందిగా ఏర్పడుతుం దని ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు హేమంత్, సాయితేజ, ఈశ్వర్, భరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలి : రేవూరి





నవతెలంగాణ-పరకాల

మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధికి అధికారులు పాలకవర్గ ప్రజా ప్రతినిధులు సమన్వయ సహకారంతో ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సమీక్ష సమావేశాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ నరసింహ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక దృష్టితో భాగస్వాములై కృషి చేయాల న్నారు. ప్రతి వార్డు సభ్యులు వార్డు అభివృద్ధి ధ్యేయం గా కృషి చేస్తూ ప్రజల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు .కౌన్సిల్ సమీక్ష తీర్మానంలో అధికారులు ,పాలకవర్గం తీర్మానం చేసిన పలుఅంశాలను ఆమోదించడంతో వెంటనే ఆ పనులను అమలు పరచాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి నిధుల నుండి నూతనంగా స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పట్టణంలో సీజనల్ వ్యాధుల పట్ల పాలకవర్గం, అధికారులు అప్రమత్తంగా ఉండి తాగునీరు, చెత్తాచెదారం పేరుకుపోయిన మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, సానిటేషన్ పనుల పట్ల ప్రత్యేకంగా దృష్టిసారించాలని, నూతన సిసిరోడ్ల ఏర్పాటుతో పాటు అంతర్గత రోడ్ల మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని, విద్యుత్ దీపాలు వెలుగని ప్రాంతాల్లో వెంటనే విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పాలకుర్తిగోపి వారి వార్డుల పరిధిలోని పలు అభివృద్ధి పనులను వెంటనే చేపట్టేలా చూడాలని ,ప్రజల సౌకర్యార్థం మరొక కైలాసరతాన్ని ఏర్పాటు చేయాలని తెలుపగా వెంటనే స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదరామకృష్ణ ,వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ,కో -ఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు ,తదితరులు పాల్గొన్నారు .

స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ముందస్తుగా పాలకవర్గ కౌన్సిల్ సమీక్ష సమావేశం అనంతరం కేక్ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి కేక్‌కట్ చేశారు. అనంతరం కేకు, స్వీట్లుపంపిణీ చేస్తూ ఎమ్మెల్యేకు ఘనంగా స్థానిక పాలకవర్గం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే రేవూరికి బాధితురాలి వినతి

నడి కూడా మండలంలోని నరసప్ప పల్లి గ్రామానికి చెందిన బుర్ర విజయ ఇటీవల కాలంలో తన రేషన్ బియ్యం తీసుకోవడానికి స్థానిక రేషన్ డీలర్ పాడి ప్రతాపరెడ్డి రేషన్ బియ్యం సెంటర్ కు వెళ్లగ రేషన్ డీలర్ పెంపుడు కుక్క తనపై కరిచే ప్రయత్నం చేయడంతో భయపడి పరిగెత్తి రేషన్ డీలర్ ప్రతాపరెడ్డి కాంపౌండ్ గేటుకు బలంగా గుద్దుకోవడంతో కాలుకు తీవ్రగాయమైంది.

కాగా పట్టణంలోని ప్రైవేట్ ఆ స్పత్రికి వెళ్లగా స్థానిక వైద్యులు కాలుకు ఇన్ఫెక్షన్ అ యింది అంటూ ఆపరేషన్ చేయడంతో ఆర్థికంగా న ష్టం జరిగిందని నేడు తన పరిస్థితి ఆర్థికంగా బాగా లేదని కొంత ఆర్థిక సహాయం చేయాలని రేషన్ డీలర్ యాజమాని పాడి ప్రతాపరెడ్డిని కోరగా నేను ఎందుకు ఇస్తానంటే తిరస్కరించడంతో తప్పని పరిస్థితిలో కుటుంబ పోషణకై ,కుటుంబ సభ్యులతో జరిగిన నష్టపరిహారాన్ని అందించేలా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని వేడుకున్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అలాగే వైరల్ ఫీవర్ వస్తుండడంతో డిఎంహెచ్ఓ డాక్టర్ లలితదేవి ఆదేశాల మేరకు నడికూడ మండలం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి పిహెచ్‌సి రాయప ర్తి ఏరియా గ్రామాల్లో ఉచిత వై ద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మండలంలోని చౌటుపర్తి, చర్లప ల్లి, నార్లపూర్ గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా వస్తుండడంతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత ట్రీట్మెంట్ అందించారు. చౌటు పర్తి గ్రామంలో 98 మంది, చర్లపల్లిలో 65 మంది, నార్లపూర్‌లో 70 మంది క్యాంపుకువచ్చి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ క్యాంపులల్లో డాక్టర్లు అనూహ్య, వంశీ, అపర్ణ, మాధవి, అలాగే హెచ్.ఈ ఓ రాజకుమార్, సూపర్ వైశర్స్ సాంబయ్య, ప్రశాంతిలు, గ్రామ సెక్రటరీలు సాంబశివరావు, అరు ణ్ మౌనిక హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జేఏసీ నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం జెఎసి నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని జెఎసి తీర్మానించారు. కలెక్టరేట్లోని టీజీఓస్ భవన్లో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యా య, పెన్షనర్ల , నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంఘాల బాద్యుల తో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సమావేశం జరిగినది. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో జెఎసి నిరసన ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా టిజిఇజెఎసిలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున జేఏసీ చేపట్టే కార్యక్రమంలో పాల్గొనాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.

షరతులు విధించకుండా రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

షరతులు విధించకుండ రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని ఏఐపీకేఎస్ వరంగల్, హన్మకొండ జిల్లాల కార్యదర్శి చిర్ర సూరి హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా, అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపికెఎస్ వరంగల్-హన్మకొండ జిల్లా అధ్యక్షులు మై దంపాణి, అర్షం సుధాకర్, జి.రవి, ధారలింగన్న, జి.సుధాకర్, మోతే వీరారెడ్డి, లక్క సారంగపాణి, దిడ్డి కృష్ణ, సాగర్, పెండ్యాల జంపయ్య, పోగుల ఐలయ్య, రుద్రారపు ఆనంద్ ,పుత్తూరు రవి, కొత్తపల్లి రవి, సాబిరికాని మోహన్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు అధైర్య పడొద్దు

జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలో అర్హత కలిగి రుణమాఫీ కాని రైతులు ఎవరు అధైర్య పడొద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుండి శనివారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల కుటుంబాలను నిర్ధారణ చేసే కార్యక్రమం చేయడం జరుగుతున్నదని, మండలంలో మొత్తం 448 కుటుంబాలను నిర్ధారణ చేయవలసి ఉన్నదని, ఇప్పటివరకు 160 మంది రైతు కుటుంబాలను నిర్ధారణ చేయడం జరిగిందని మిగిలిన కుటుంబాలను వారం రోజుల లోపు నిర్ధారణ చేసి పంపించడం జరుగుతుందని, 448 రైతు కుటుంబాలకు త్వరలోనే రుణమాఫీ జరుగుతుందన్నారు. అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ అయ్యేవిధంగా తమ సిబ్బంది ఆన్‌లైన్ చేయడం జరుగుతున్నదని, రైతులందరూ, వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల నోడల్ అధికారి సారయ్య, ఏఈఓలు రాహుల్, భరత్, అభినవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయ పనులు ప్రారంభం

పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న అధికారులు



నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం:

కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం పనులు శర వేగంగా కొనసాగుతు న్నాయి. స్థానిక వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెం టర్) భవనాన్ని ఇటీవల కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించి తాత్కాలిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వైటీసీ భవనం నిర్వహణ లోపంతో అస్తవ్యస్తంగా ఉండటంతో వారంరోజుల్లో రూపు రేఖలు మార్చి నూతన భవనంలా తీర్చిదిద్దాలని సూచించారు. దీంతో సంబంధిత శాఖల అధికారులు మండల అధికారులను అప్రమత్తం చేసి పనులకు పురమాయించారు. అందులో భాగంగా శుక్ర వారం పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనులు చేయించారు. పంచాయతీ కార్మికులతో భవనం లోపల, చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు చెత్తాచెదారం తొలగించారు. గదులను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు. పారిశుద్ధ్య పనులను ఎంపీఓ వీరస్వామి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీఓ వెంట పంచాయతీ కార్యదర్శి షగీరాఖాన్ ఉన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిసింది. వారం రోజుల్లోగా భవనంలో తాగునీటి, విద్యుత్ సౌకర్యాలు పునరుద్ధరించడంతో పాటు రంగుతలు వేసి సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం చేయనున్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ధరఖాస్తులు ఆహ్వానం.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం భూపాలపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్ జంతు శాస్త్రము, జువాలజీ సబ్జెక్ట్ లలో అతిధి అధ్యాపకుల నియామకానికై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ.రమణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబందిత సబ్జెక్టు పీజీలో 50 శాతం ఎస్సీ, ఎస్టీలకు ఇతరులకు 55శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 3 మంగళ వారములోపు సంబంధిత అన్ని జిరాక్సు ధృవీకరణ పత్రాలను. జత చేసిన ధరఖాస్తులను సాయంత్రం 4గంటలకు లోగా కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలియజేసారు.

పాఠశాలల వివరాలను క్లుప్తంగా నమోదు చేయాలి

విద్యాశాఖాధికారి ముద్దమల్ల రాజేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని అన్ని పాఠశాలల వివరాలను క్లుప్తంగా నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్ద మల్ల రాజేందర్ సూచించారు. శని వారం జిల్లా కేంద్రంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలలో అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాలలోని మౌలిక సదుపాయాలు అన్నింటిని యుడైస్ ప్లస్ నందు నమోదు చేయాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను యుడైస్ ప్లస్ లో నమోదైన వివరాల ప్రకారంగా నిధులు, మౌళిక సౌకర్యాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కావున వాటిని లబ్ది పొందేందుకు తప్పనిసరిగా పాఠశాలకు సంబంధించిన వివరాలను సెప్టెంబరు 30వ తేదీలోగా నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, అసిస్టెంట్ ప్రోగ్రామర్ హేమలత, టెక్నికల్ పర్సన్ మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లావ్యాప్తంగా ఉన్న పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ హాజరై మాట్లాడాతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ పోస్టుమెట్రిక్ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు రుచికరమైన భోజనం అందడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు హాస్టల్స్ విద్యార్థులకు సంబంధించి కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల వర్షాకాల ప్రభావంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హస్టెల్ వార్డెన్స్ రెగ్యులర్ గా రాకపోవడంతో విద్యార్థుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి తెలియని అయోమయంలో హాస్టల్ విద్యార్థులు ఉన్నారన్నారు. సమస్యలన్ని కళ్ళ ఎదుట కనబడుతున్న పట్టించుకోని హాస్టల్స్ వార్డెన్స్ తక్షణమే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతూ విద్యార్థులకు సరిపడే భోజనం అందించాలనితక్షణమే ఈ సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో జిల్లా, మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోమాసా నరేష్, జిల్లా కమిటీ సభ్యులు అభి శ్యామ్‌రాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయి: ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-భూపాలపల్లి

విధి నిర్వహణలో సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బిట్ల వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిబద్ధతతో వెంకటేశ్వర్లు పనిచేశారని కొని యాడారు. విరమణ పొందుతున్న వెంకటేశ్వర్లు శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి శైలజ, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య అంబాల శ్రీనివాస్‌లతోపాటు ఆయా శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు
మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలి
సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోయే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక నేపథ్యంలో జిల్లాకి రెడ్ అలెర్ట్ ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు పనిచేసే చోట కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. మండల, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలకు స్పందించి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.



లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వర్షాలు, వరదలు సంభవించినప్పుడు లోలెవల్ కల్వర్టులు, నీరు చేరిన రహదారులు దాటకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు బయటకు వదల కుండా ఇంటిపట్టునే ఉంచాలని, వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులకు వెళ్ళొద్దన్నారు. జిల్లాలో పలిమెల, మహాముత్తారం మండలాలు లోతట్టు ప్రాంతాల్లో ఉన్నాయని, ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రాబోయే రెండు, మూడు రోజులు చాలా కీలకమని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి ప్రజలు నివాసం ఉండకుండా తరలింపు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా అంటూ ఎప్పటికప్పుడు తనకు నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో అత్యవసర సమయాలలో వినియోగించుకునే విధంగా గజఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లా స్థాయిలో 24 గంటలు పనిచేయు విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఏదేని అత్యవసర సేవలకు 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు కాల్ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పి సిఈఓ విజయలక్ష్మి, ఆర్డీవో మంగిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విధుల పట్ల నిబద్ధత, అంకిత భావం కలిగిన వ్యక్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆత్మీయ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వెంకటేశ్వర్లు దంపతులను శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1989 వ సంవత్సరంలో నాయబ్ తహసిల్దార్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన వెంకటేశ్వర్లు తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారని పలు పదోన్నతులు పొంది నేడు అదనపు కలెక్టర్ హోదా లో పదవీ విరమణ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. జిల్లా ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. 2018 నుండి 2023 ఆగస్టు వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 2023 ఆగస్టున జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన వరదలు, ప్రాజెక్టులకు భూ సేకరణలో విశిష్ట సేవలు అందించారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అవిరలమైన సేవలు అందించారని కొనియాడారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ

నియోజకవర్గ అభివృద్ధిలో అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జిల్లాకు సంవత్సర కాలం క్రితం బదిలీపై వచ్చిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు నాటి నుండి నేటి వరకు ఎంతో అంకిత భావంతో విధులు నిర్వహించారన్నారు. మంచి పరిపాలనాధ్యక్షుడు రెవెన్యూ శాఖలో మంచి పట్టున్న వ్యక్తి వెంకటేశ్వర్లు పదవి విరమణ బాధాకరమైనప్పటికి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమన్నారు. రెవెన్యూశాఖలో సుదీర్ఘకాలం సేవలు అందించారని ఆయన సేవలు ఎంతో అమూల్యమైన వని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ ఖాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలతో పట్టణ బస్టాండ్, మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సైడ్ డ్రైన్, రోడ్డు లేకుండా ఉన్నాయని, వాటిని గుర్తించి నిర్మించడానికి దృష్టి సారించాలని తెలిపారు. పట్టణంలో కుక్కల, కోతుల బెడద లేకుండా చూడాలని ఆదేశించారు. భూపాలపల్లి పట్టణంలోని ప్రతి వార్డులలో వీధి దీపాలు వెలగాలని, సురక్షిత తాగునీరు అందేలా కృషి చేయాలని సూచించారు. పారిశుధ్య పనులను మెరుగుపరిచి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. ఈసమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, మున్సిపల్ డీఈ శ్రీనాథ్, ఏఈ రోజా రాణి, టిపిఓ సునీల్, మున్సిపల్ అధికారులు మానస, నవీన్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

అదనపు ఎస్పీ బోనాల కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలిసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్సై జి.బాలకిషన్, ఎఎస్సై సారంగపాణి, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ వి. కుమారస్వామి లను అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులంతా కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, ఆర్థిక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు శ్రీకాంత్, కిరణ్, రత్నం, జిల్లా పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఉద్యోగ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానానికి సమకూరిన ఆదాయం రూ.3 లక్షల 66 వేలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవ స్థానంలో శ్రావణ మాసం శనివారం శని త్రయోదశి సందర్భంగా శనివారం నవగ్రహ పూజలు, కాలసర్పదోష పూజలు, స్వామివారి అభిషేకాలు, అమ్మవారి కుంకుమార్చనలు చేసుకున్న భక్తులు. వివిధ పూజలపై ప్రసాదాల అమ్మకం ద్వారా ఆదాయం సుమారుగా రూ.3, లక్షల 66 వేలు సమకూరిందని దేవస్థానం ఈవో ఎ.మారుతి పర్యవేక్షకులు బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానంలో అన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

సీసీ కెమెరాలపై అవగాహన



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరంలో సీసీ కెమరాల వినియోగంపై మహదేవ్‌పూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై సిహెచ్. చక్రపాణిల ఆధ్వర్యంలో శనివారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో హెూటల్స్, లాడ్జ్, కిరాణ దుకాణాల నిర్వాహకులతో కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తో కలిసి మహదేవపూర్ సిఐ రామచంద్ర రావు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో సీసీ కెమారాలు ఎంతోగానో ఉపయోగపడుతాయని, మూడో నేత్రంగా పనిచేస్తూ నేరస్తులను గుర్తిస్తుందన్నారు. రాత్రింబవళ్లు గస్తీ కాసే పోలీసుల సీసీ కెమెరాలు పనిచేస్తాయని, అనుమానిత వ్యక్తులకు లాడ్జ్ నిర్వాహకులు గదులు కిరాయికి ఇవ్వరాదని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు, లాడ్జిల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలు విడనాడాలి

న్యాయవాదులు శ్రావణ్ రావు, రమేష్ నాయక్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రావణ్ రావు, రమేష్ నాయక్ న్యాయవాదుల ఆధ్వర్యంలో జరుగబోయే యాంటీ డక్స్ టూకే రన్‌ను నిర్వహిస్తామని న్యాయవాదులు అన్ని ఏర్పాట్లు చేసుకోగా అకస్మాత్తుగా వర్షం కారణంగా 2-కే రన్‌ను వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని భారీగా నిర్వహిస్తామని తెలియజేస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యువకులు గంజాయి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత చెడు మార్గాన పడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారి వెంటే ఉండి బాగోగులను చూసుకోవాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తు చెడిపోతుందని యువత మత్తు పదార్థాలను వీడి మంచి మార్గాన జీవనం కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ సహకరించి ఒక ఉద్యమం లాగా మత్తు పదార్థాలను అరికట్టే ఉద్యమం చేయాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు.

దుండగుల కోసం వేట..

పోలీసులకు సవాల్‌గా బస్వాపూర్ ఘటన
విచారణ వేగవంతం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలంలోని బస్వాపూర్ వద్ద గురువారం తెల్లవారుజామున షాపులో చోరీకి పాల్పడి భార్యభర్తలపై దాడి చేసిన దుండగుల కోసం పోలీసులు వేట ప్రారంభించారు. ఘటనా స్థలంలో దుండగులు ఎలాంటి ఆనవాళ్లు వదలకపోవడంతో అక్కడ దొరికిన ప్రాథమిక ఆధారాలతో పాటు సమీపంలోని మేడిపల్లి టోల్‌గేట్ వద్ద రికార్డు అయిన సీసీ పుటేజీల ఆధారంగా పోలీసులు విచారణ వేగవంతం చేస్తున్నారు. సంఘటన స్థలంలో జీరో ఎవిడెన్స్ ఉండడంతో కేసు చేదన పోలీసులకు సవాల్ గా మారింది. దుండగులు చోరీకి పాల్పడిన అనంతరం ఇంటి యజమానికి సంబంధించిన బైక్ను తీసుకొని పరారయ్యారు. దీంతో నిందితులు వెళ్లే మార్గాలైన కాటారం వైపుగా కొత్తపల్లి, చింతకాని క్రాస్, గారెపల్లి ప్రధాన కూడలి, మల్హర్ మండలం రుద్రారం, కొయ్యూర్, మహాముత్తారం మండలం యామన్‌పల్లి, మహాముత్తారం, భూపాలపల్లిలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం పోలీసులు పరిశీలించినట్లుగా తెలిసింది. నిందితులు దంపతులను విచక్షణారహితంగా కొడుతూ మీ ట్రాక్టర్, డబ్బులు, నగలు ఎక్కడ అని ప్రత్యేకంగా ప్రశ్నించడంతో పాటు మీరు ఇక్కడి నుంచి కిరాణం తీసివేసి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇచ్చినట్లుగా బాధితులు బంధువులతో తెలిపినట్లుగా తెలిసింది. ఇది పోలీసుల వరకు చేరడంతో వారు అటు దిశగా విచారణ కొనసాగిస్తున్నట్లుగా సమాచారం. నిందితుల్లో స్థానికులు ఒక్కరో ఇద్దరో ఉండి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాటారం సీఐ నాగార్జునరావు ఆధ్వర్యంలో పోలీసులు నాలుగు టీంలుగా ఏర్పడి విచారణ చేపడుతున్నారు. ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామంలో కలియతిరిగి వివరాలు సేకరించారు. ఒకటి రెండు రోజుల్లో కేసు ఓ కొలిక్కి రానున్నట్లు సమాచారం. కాగా మండలంలో మొదటిసారిగా ఇలాంటి చోరీ జరగడంతో ప్రజలు భయాందోళన లకు గురవుతున్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని నిత్యం పెట్రోలింగ్ చేపడుతూ రక్షణగా ఉంటామని పోలీస్ అధికారులు భరోసా కల్పిస్తున్నారు.

ఈ ముగ్గురు వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

కాటారం సీఐ నాగార్జునరావు



నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం

కాటారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఇటీవల ఓ కిరాణా దుకాణంలో దోపిడీకి పాల్పడిన సంఘటనలో అనుమానితులుగా ఆ ప్రదేశంలో ద్విచక్రవాహనంపై కనిపించిన ఈఫొటోలో కనిపిస్తున్న ముగురు అనుమానితులను ఎవరైనా గుర్తిస్తే ఈఫోన్ నెంబర్లకు 8712658117 కాటారం ఎస్సై, 8712658113 కాటారం సీఐలకు సమాచారం ఇవ్వాలని, ఇస్తే వారికి తగిన బహుమతి అందజేయడం జరుగుతుందని కాటారం సీతఐ నాగార్జునరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ దొంగలను పట్టుకునేందయకు అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లుగా తెలిపారు.

విద్యావ్యవస్థలో నాణ్యత ప్రమాణాలు అవసరం

- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం



నవతెలంగాణ జనగామ

ఉపాధ్యాయవత్తి ఉన్నతమైనదని ,విద్యలో మరింత నాణ్యత పెరగాల్సిన అవసరముందని, ఉపాధ్యాయులు మరింతగా శ్రమించాలని విద్యావిభాగం ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఇవాన్ డగ్లస్ ఏయిడెడ్ పాఠశాలలో జరిగిన బుర్రా ఆంజనేయులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల కరేస్పాండెంట్ జాయ్ డేవిడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన బుర్రా వెంకటేశం మాట్లాడుతూ నిజాయితీగా , కష్టపడే తత్వం తో ,ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని, ఏనాడు మా తమ్ముడు ఒక ఐఏఎస్ అని చెప్పకుండా తన వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసిన మా అన్నయ్య ఆంజనేయులు ధన్యుడన్నారు. ఏ ఒక్క రోజు కూడా నా పేరు ఎక్కడా వాడుకోకుండా తన స్వశక్తితో ఎదిగి, పిల్లలను కూడా ఉన్నతులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమని కొనియాడారు. ప్రస్తుత విద్యావ్యవస్థలో చాలా మార్పులు రావాలని, విద్య లో నాణ్యత పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని సూచించారు. డీఈవో రాము మాట్లాడుతూ ఆంజనేయులు ఏరోజు కూడా తన గురించి చెప్పుకోకుండా నిజాయితీగా తన వత్తిని నిర్వర్తించారని కొనియాడారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంఘం ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు, బంధువులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రాజేందర్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మరెడ్డి, ఉపాధ్యాయులు, టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు చంద్రశేఖర్‌రావు, ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు సుధీర్ రెడ్డి, కష్ణ, కనకయ్య, శోభన్‌రెడ్డి, టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్రా రమేష్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ స్తంభాలను తాకరాదన్నారు పశువులను విడిచిపెట్టరాదని రైతులు వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్లరాదన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగునీటిగా తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాలలో ఉండరాదన్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందన ప్రజల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తక్షణ సమాచారం కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ నెంబర్ 9052308621 అందుబాటులో ఉంచడం జరిగిందని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ఏసీబీ వలలో ట్రాన్స్‌కో డీఈ

రైతు నుండి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



రైతు నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ విద్యుత్‌శాఖ డీఈ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా శనివారం పట్టుబడ్డాడు. మండలకేంద్రంలోని కుంభం ఎల్లయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలోని 33కేవీ విద్యుత్తు లైన్ మార్చడానికి రెండున్నరేళ్ళుగా విద్యుత్తు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారుల సూచన, నిబంధనల మేరకు రూ. 16లక్షల డీడీ తీశారు. డీడీ చెల్లించినప్పటికీ సదరు డీఈ 3నెలలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ, పనులు నిలిపివేసినట్లు బాధితుని కుమారుడు కుంభం రాజు తెలిపారు. రూ.20వేలులంచం ఇస్తేనే విద్యుత్ టవర్స్, విద్యుత్తు లైన్ ఒకపక్కకు మార్చుతామని డీఈ హుస్సేన్ నాయక్ తేల్చిచెప్పాడు. అంత డబ్బు ఇవ్వలేనని రైతు బతిమాలినా వినలేదు. రూ.20వేలకు రూపాయి తగ్గినా సమస్యను తీర్చమని స్పష్టం చేశాడు.

దీంతో రైతు ఎల్లయ్య కుమారుడు రాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో శనివారం స్థానిక డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ కార్యాలయంలోరైతు రాజు నుంచి రూ.20వేల లంచం తీసుకున్నాడు. అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్స్పెక్టర్లు ఎస్.రాజు, ఎల్.రాజు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే 1064కు టోల్ ఫ్రీ కి సంప్రదించవచ్చని ఏసీబీ అధికారులు తెలిపారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం

నవతెలంగాణ-కొడకండ్ల



సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ హరికష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీఎస్ ఆర్ఎస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమకాటు వల్ల మలేరియా డెంగు వ్యాధులు సంభవించే ప్రభావం ఉన్నందున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జ్వరం జలుబు వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ ఏలాంటి ఆంక్షలు లేకుండా రద్దు చేయాలని సీపీఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం చిల్పూర్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. రెవెన్యూ అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు దఫాలుగా రైతురుణమాఫీ ఇప్పటికీ 50శాతం కూడా మాఫీ కాలేదని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రస్తుతం కేవలం 5యేండ్ల వరకే రుణమాఫీ చేస్తానడం సరికాదని అన్నారు. 2014 నుండి బ్యాంకుల్లో అప్పు తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నేటికీ రూ. 2లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ కాలేదని, ఆధార్ పేరుతో రేషన్ కార్డుల వల్ల కాలేదని వాటి పరిష్కారం కోసం అధికారులతో సర్వేలు జరుగుతున్నాయని, సరైన అధికార యంత్రాంగం లేక జాప్యం అవుతుందని, అందుకోసం ఇతర ప్రభుత్వ శాఖ అధికారుల సహకారంతోతొందరగా సర్వేలు నిర్వహించి రుణమాఫీ చేయాలని కోరారు. బ్యాంక్ అధికారులు పూర్తిస్థాయి లిస్టును ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. రైతు పండించిన ప్రతీ పంటకు రూ.1000 బోనస్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పోలు సంపత్, సాదం పరమేశ్, శ్రీనివాస్, ఊరడి రవి, ముడిక భీమయ్య, మల్లయ్య, అపరాదపు రాజు, ఆవుల ప్రభాకర్ పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసీపీ

నవతెలంగాణ-పాలకుర్తి



గణేష్ నవరాత్రి ఉత్సవాలను కుల మతాలకతీతంగా శాంతియుతమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మూడు మండలాల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపి నర్సయ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

గణేష్ మండపాలకు అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలతో హిందూ, ముస్లింల ఐక్యతకు దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, ఎం లింగారెడ్డి, సజన్ లతో పాటు మూడు మండలాల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

వసతులతోనే కేసుల సత్వర పరిష్కారం : జడ్జి సూరేపల్లి నంద







నవతెలంగాణ-జనగామ

న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు. శనివారం హైకోర్టు జడ్జిజిల్లాకు విచ్చేసి కోర్టులో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు తో కలిసి కోర్ట్ ఆవరణలో మొక్కను నాటారు. మహిళ బార్ అసోసియేషన్ ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపును ప్రారంభించి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్ట్‌ను ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు.

మహిళల కొరకు ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్ ను, బారు అసోసియేషన్లో ఏర్పాటుచేసిన ఈ లైబ్రరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్‌హాల్లో ఎలగందుల చంద్ర ఋషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు. జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారులదృష్టికి తీసుకెళ్లిన్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ బార్ అసోసియేషన్ లో ఏమైనా సమస్యలు, అవసరాలు ఉంటే తన వంతు సహాయం చేస్తానన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ను ఘనంగా శాలువాలతో పూల బొకేలతో సన్మానించారు.ఈ సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్ రావు, జాన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, స్టీఫెన్, నాగరాజు శర్మ సాదిక్ అలి, పన్నీరు చంద్రశేఖర్, జమాల్ షరీఫ్, పసునూరి మురళి, నక్క సిద్దులు, లక్ష్మణస్వామి, మహేందర్, ఎం.రేణుక, శ్రీదేవి, స్వప్న పాల్గొన్నారు. అంతకుముందు రోడ్లు భవనాల అతిథిగృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, డిసిపి రాజమహేంద్ర నాయక్‌లు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

పాలకుర్తి : తొలి తెలుగు విప్లవ కవి, బసవ పురాణ రచించిన పాల్కురికి సోమనాథుడు, భాగవత సృష్టికర్త బమ్మెర పోతన నడియాడిన నేలను సందర్శించడం ఆనందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నందా అన్నారు. శనివారంమండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బమ్మెర గ్రామాన్ని సందర్శించి పోతన సమాధికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.స్వామివారి ప్రసాదాలతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు.తెలుగులో రచనలు చేసిన పాల్కురికి సోమనాథుడు మహా భాగవతాన్ని రచించిన బమ్మెర పోతన లాంటి మహాకవులు ఈ నేలపై పుట్టడం మన తెలుగు ప్రజలు చేసుకున్న అదష్టమని అన్నారు. ఈ నేలను తాకడం కూడా మన అదృష్టంగా భావించాలన్నారు. వారు చేసిన రచనలు రాబోవు తరాలకు తెలియజేయాలని అన్నారు. పాల్కురికి క్షీరగిరి కొండపై వేరువేరు గహలో శివ, కేశవులు కొలువై ఉండడం చాలా అరుదు అన్నారు. ఇలాంటి ప్రదేశాన్ని నేను ఎక్కడ చూడలేదని ఈ ఆలయాన్ని దర్శించుకో వడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ ప్రాంతానికి గొప్పచరిత్ర ఉండడం అభినందనీయమన్నారు. గొప్పకవులు నడయాడిన ఈ ప్రాంతాన్ని సందర్శించడం సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జీలు రవీంద్ర శర్మ, సీనియర్ జడ్జి విక్రం, ప్రిన్సిపాల్ జడ్జి సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సందీప, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్ర ఋషి, ఆర్డీఓ డిఎస్ వెంకన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఆలయ ఈవో మోహన్‌బాబు, ఆర్ ఐ రాకేష్, అర్చకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

- ప్రభుత్వాసుపత్రి, కెజీబీవి పాఠశాల ఆకస్మిక తనిఖీ
- నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి
- ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ సూచించారు. డివిజన్ కేంద్రంలో ఉన్నత శ్రేణి ఆసుపత్రిని, కస్తూర్బా పాఠశాల, ఇతర వసతి గహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల హాజరు పట్టికను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు. వసతి గహాల వంటశాలలో పరిశుభ్రత చర్యలు పాటించాలని హెచ్చరించారు. 2025 పది ఫలితాల్లో కస్తుర్బా విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని ఆశించారు. ఆహార ఉత్పత్తులలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు ఎకరూప దుస్తులు అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులకు అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని, మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలని జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం స్థానిక మోతె ప్రైవేట్ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది డీఆర్ఏ(డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ యాక్ట్) ప్రకారం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతిరోజూ అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి అడ్డగోలుగా పైసలు వసూలు చేయరాదని, అలాగైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద టెస్టుల ఛార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా వైద్యాధికారి రవీందర్, ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ మధుసూదన్, అధికారులు, వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడి పేరు పెట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి



తొలి తెలుగు విప్లవ ఆది కవి పాల్కూరి సోమనాథుడి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని మార్గం ఫౌండేషన్ మార్గం ఫౌండేషన్ స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్టు ల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటికే పాలకుర్తి ప్రాంత ప్రజలు, సాహితీ ప్రముఖులు, సోమనాథ కళాపీఠం లతోపాటు పలు సాహితీ స్వచ్ఛంద సంస్థలు వినతి పత్రాలను అందజేస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని. తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్ళి ఈ విశ్వ విద్యాలయ పేరు మార్పు విషయంలో తమ వంతు బాధ్యతగా పాల్కురికి సోమనాథుడి ప్రాశస్త్యాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, సోమనాథుడు పేరు పెట్టాలని కోరుతాం అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మార్గం సాయి సందీప్ తేజ, తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఎట్టే శ్యామ్ సుందర్ రెడ్డి, బిజ్జాల సోమన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

మచ్చ లేని ఉద్యోగ జీవితం ఆదర్శం : ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-జనగామ



ఏ రంగంలో పనిచేసినా మచ్చలేని ఉద్యోగ జీవితం అభినందనీయం, ఆదర్శం అని జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్. స్వాతి అన్నారు. శనివారం రోజున జనగామ ఆర్టీసీ డిపో నుండి పదవి విరమణ చేసిన సెక్యూరిటీ హెడ్ గార్డు రాంపెల్లి యాదగిరి, ఏడిసిలు ఏ.సత్తయ్య, ఎం.తిరుపతయ్య, కే.నర్సోజీ, డ్రైవర్ ఉప్పలయ్య వీడ్కోలు అభినందన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. డిపో, కార్మికుల పక్షాన సిబ్బంది, వారి వారి బంధు మిత్రులు ఒక్కొక్కరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో మచ్చ లేకుండా పనిచేసి పదవీ విరమణ చేయడం అభినందనీయం, అంతేకాకుండా వారు ఇతరులకు ఆదర్శం అని అంటూ ఈరోజు పదవి విరమణ చేసిన ఐదుగురు ఉద్యోగులు అలాంటి కోవకు చెందిన వారు కావడం, వారి సేవలను గుర్తించి వారిని సన్మానించే అవకాశం తనకు లభించడం అదష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రకతి కూడా పరవశించి చిరు జల్లులతో ఆశీర్వదించి, శోభాయమానంగా జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, సామజిక సేవా సారథి లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ డిపో ప్రారంభము నుండి కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి డిపో అభివద్ధికి కషి చేశారని, పలు మార్లు అవార్డు లు సాధించారని గుర్తు చేస్తూ అందులో ఈ రోజు పదవీ విరమణ చేస్తున్న వారూ ఉన్నారని అన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా పాటిస్తున్న సాంప్రదాయం ప్రకారం పూర్వ ఉద్యోగి విఎస్ఆర్ రెడ్డి పంపిన కేకు లను పదవీ విరమణ చేసిన ఉద్యోగ దంపతులు కట్ చేసి పరస్పరం అభినందించుకున్నారు. డిపో ప్రాంగణంలో ఉన్న దేవాలయం అభివద్ధి నిధికి యాదగిరి, నర్సోజీ లు పది వేల రూపాయల చొప్పున విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డి. హుసేన్, ఎం ఎఫ్ అజయ్ కుమార్, ఏ ఎం ఎఫ్ లు రవీందర్, ఎస్. రమేశ్, టి ఐ 3 ముస్తాల ముత్తయ్య, ఇంకా బి. శ్రీనివాస్, ప్రతాప్, ఉపచారి, ఆర్ . రాఘవరెడ్డి, రమేశ్ గౌడ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అకౌంటెంట్ ఎస్. రమేశ్, సీనియర్ అసిస్టెంట్ ఎస్.బి.ఎన్. రాజు కార్యక్రమ వ్యాఖ్యతలుగా వ్యవహరించి, సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేసి రంజింప చేసారు.

ఉత్తమ సేవలతో ప్రతీఉద్యోగికి గుర్తింపు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఉత్తమ సేవలతో ప్రతి ఉద్యోగికీ గుర్తింపు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి కలెక్టర్ ప్రభుత్వ అధికారిగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ పురం యుగంధర్ దంపతులను మెమెంటో, శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమురయ్య, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్ సస్పెండ్

నవతెలంగాణ-జనగామ

ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ కవితను రిజ్వానా భాష షేక్ సస్పెండ్ చేశారు. ఆగస్టు 13వ తేదీన అవినీతి నిరోధక శాఖ అవినీతి నిరోధక శాఖ అధికారులు సమర్పించారు. అధికారులు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో సంబంధిత వసతిగహంలో వంటగది స్టోర్ రూమ్ బాత్రూం లు శుభ్రంగా లేవని, అలాగే హాస్టల్ రిజిస్ట్రేషన్ సరిగా నిర్వహించడం లేదనడంతోపాటు విద్యార్థులకు సంబంధించిన కాస్మెటిక్ చార్జీలు చెల్లించలేదని అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రాథమిక నివేదికను కలెక్టర్ కు అందజేశారు. ఈ నివే దిక ఆధారంగా శనివారం కలెక్టర్ ధర్మకంచలోని షెడ్యూల్ కులాల బాలికల వసతిగృహం వార్డెన్ కవితను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఆలయాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రెండో తిరుపతి పుణ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ బుగులు వెంకటేశ్వర ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. శని వారం ఆయన వెంకన్న కొండపైకి వెళ్ళే మెట్ల దారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి శ్రీ రంగా చార్యులు, క్రిష్ణమాచార్యులు, నిర్వాహకులు మోహన్, ఆలయ సిబ్బంది వీరన్న, క్రిష్ణ, మహేష్‌లు పాల్గొన్నారు.


మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మెంతన అంజయ్య మరణించగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, జగిల్లాపురం యాదగిరి, గాదెపాక విష్ణు, దాసరి రాజేష్, సీనియర్ నాయకులు తుంగ స్వామి , రాములు తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం


నవతెలంగాణ-లింగాలఘనపురం



నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి తలపెట్టి పురస్కా రాల కార్యక్రమానికి సతీసమే తంగా విచ్చేసి మాకుటుంబముచే సత్కారా న్ని కార్యక్రమం నెల్లుట్ల ఫౌండేషన్ వ్య వస్థాపక అధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్ రావు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతులమీదుగా అందుకుని మన ప్రాంతానికే వన్నెతెచ్చిన గడ్డం సమ్మయ్యకి, కొడకండ్ల రాధాకష్ణ శర్మ కి, బొడిగె లక్ష్మీనారాయణలను సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-దేవరుప్పుల



సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంగౌడ్‌కు జిల్లా కేంద్రంలో శనివారం ఉద్యోగ సమస్యలపై, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ ధృష్టిలోఉన్నదని త్వరలోనే పరిష్కారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు రమేష్, దయాకర్, శ్రీనివాస్, రాజు, రవీందర్ రెడ్డి ,నరేష్, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాల మాఫీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు శనివారం నరసింహుల పేటలో ధర్నా నిర్వహించి మోహన్ మాట్లాడారు. అర్హత కలిగి ఉన్నప్పటికీ సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతు నష్టపోయారని అన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ మంజూరు చేయాన్నారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుల బ్యాంకు ఖాతా నెంబరు ఆధార్ కార్డు నెంబరు తప్పుగా నమోదు చేశారు అన్నారు. నిర్లక్ష్యం చేసిన సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకొని తక్షణమే ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి అన్నారు. మండలంలో 50% మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేదు అన్నారు. ప్రభుత్వం సర్వేల సాకు చూపి కాలయాపన చేస్తే సహించేదే లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ ఆంగోత్ వెంకన్న ఎనగండ్ల సోమిరెడ్డి ప్రమోద్ సజన లాల్ సింగ్ సూర్య సామ మేఘ్య మధు పూర్ణచందర్ సుధాకర్ లింగయ్య రాములు పాల్గొన్నారు.



ప్రభ్వుత్వ జూనియర్ కళాశాలకు

నూతన భవనం నిర్మించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) కు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఐఈవో మదర్ కి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు చదివే తరగతి గదులలోకి నీరు వస్తుందని తెలిపారు.. చాలా సంవత్సరాలుగా భవనం పై సమస్య పై ఎస్ఎఫ్ఐ ఉద్యమాలు చేస్తున్న స్పందించడం లేదన్నారు. మహబూబాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి వారి ప్రత్యేక నిధుల నుండి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాశ్, నాయకులు చందు, రాకేష్, మగేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహదిన ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గూడూరు



సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోదిన దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్,. టిఎస్ సిపి ఎస్ఈ యు మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ అన్నారు. శనివారం గూడూరు మండల కేంద్రం ఆయన మాట్లాడుతూ 2004 జనవరి 1 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయడం జరుగుతున్నదని, నూతన పెన్షన్ విధానం వలన ఇప్పటివరకు తెలంగాణలో 1,70,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఒక ఉద్యోగి 20 నుంచి 35 సంవత్సరాలు తన సర్వీసు పూర్తి చేసుకున్నాక కూడా పెన్షన్ లేకపోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక ఉద్యోగి తన సర్వీసులో మరణించినట్లయితే వారి యొక్క కుటుంబం పరిస్థితి చాలా అధ్వాన్నంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నేషనల్ పెన్షన్స్ స్కీమ్ ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీం రెండింటితో ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్స్ స్కీం అనగా పాత పెన్షన్ స్కీం అమలు చేస్తేనే అన్ని రకాల ప్రయోజనాలు వర్తిస్తాయన్నారు గత ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తెలంగాణలో ఉన్నటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేసి మంచి ప్రయోజనం చేకూరుస్తుందని ఆశించినారు కానీ నిరాశ మిగిలిందన్నారు. నేడు మహబూబాద్ జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ విద్రోహ దిన ర్యాలీకి మండలంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



తెలుగు విశ్వవిద్యాలయానికి

ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలకు వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలని, ఇందుకనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించే విధంగా ఆయన దష్టికి తీసుకెళ్లాలని మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవా ట్రస్ట్ ల ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఇప్పటికే పాలకుర్తి ప్రాంత ప్రజలు, సాహితీ ప్రముఖులు, సోమనాథ కళా పీఠం వంటి పలు సంస్థలు ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తున్న విషయం చెప్పారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్ళి ఈ విశ్వ విద్యాలయ పేరు మార్పు విషయంలో తమ వంతు బాధ్యతగా పాల్కురికి సోమనాథుడి ప్రాశస్త్యాన్ని ఆయన దష్టికి తీసుకెళ్లి, సోమనాథుడు పేరు పెట్టాలని కోరుతామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని కూడా కలవగా, వారు కూడా సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లను ఆయా సేవా సంస్థల ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రం అందించిన వారిలో ఆయా సంస్థల గౌరవ అధ్యక్షులు డా. మార్గం లక్ష్మీ నారాయణ, అధ్యక్షులు మార్గం సాయి సందీప్, తేజ, తొర్రూరు మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, బిజ్జాల సోమన్న, యాకయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించాలి

మథర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ విక్రమ్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



జల వనరులు, చెరువుల నీరు కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించుకొని పూజించాలని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ శనివారం తెలిపారు. వినాయక చవితిని పురస్కరించుకుని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించి ఆ తర్వాత నిమజ్జనం చేస్తూ ఉంటామని, దీనివల్ల జల వనరులు, చెరువులు కాలుష్య బారిన పడి వక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. సహజంగా మట్టితో చేసిన గణపతులను వినియోగిస్తే దుష్ప్రభావాలు పడకుండా ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. తమతో పాటు తమ ఇరుగు పొరుగు కుటుంబంలోని సభ్యులందరూ కూడా మట్టి గణపతి విగ్రహాలు వినియోగించేలా అందరికీ ప్రేరేపించాలని కోరారు.

గణేష్ నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ రవికుమార్

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులకు, అన్యమతాలతో పాటు బీజేపీ, విశ్వహిందూ పరిషత్ వారితో స్థానిక ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ..గణేష్ నవరాత్రుల మండపం నిర్వహకులు పోలీసుల అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeport.al.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు వారి కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో బయ్యారం గార్ల ఎస్ఐ జినత్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విషజ్వరాల బారి నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ



జిల్లావ్యాప్తంగా అంటూవ్యాధులు విష జ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైందని వెంటనే జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీ గా ప్రకటించాలని ప్రజలను ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక భార్గవి ఫంక్షన్ హాల్ లో మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అలవాల వీరయ్య పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధ దేవ్ భట్టచర్య కు ప్రజాతంత్ర ఉద్యమంలో అమరులైన వారికి సంతాపం తెలిపారు. జిల్లా హాస్పిటల్ లో రోగులకు సరిపోను బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజా ఆరోగ్యాన్ని రక్షించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని దీంతో డెంగు ,మలేరియా , టైఫాయిడ్ లాంటి జరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నా మాత్రపు చర్యలు ఉన్నాయన్నారు. జిల్లాలో పల్లె దావఖాన లు సగం దావకానాల్లో డాక్టర్లు లేరని కేవలం మందుల పంపిణీ చేసే కేంద్రాలుగా ఉన్నాయన్నారు. ఎర్రగోలి.. పచ్చ గోలితో జ్వరాలు తగ్గటం లేదన్నారు. మరోపక్క గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను బాధ్యులుగా చేసి, పరిపాలన వ్యవస్థకు ప్రభుత్వ నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. శానిటేషన్ విద్యుత్ లైట్లు మంచినీటి సౌకర్యం సక్రమంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మొత్తాన్ని హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించి వైద్య సేవలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు నందిపాటి వెంకన్న, బాణాల రాజన్న, గుండగాని మధుసూదన్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, కొండ ఉప్పలయ్య, షరీఫ్, పాల్వాయిదుర్గయ్య, రాజశేఖర్, ఎర్రవెంకన్న, దొంతు సోమయ్య, నరేష్, తదితరులు ఉన్నారు.



నిరుపయోగం ఉన్న మరుగుదొడ్లను వినియోగం లోకి తీసుకురావాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

లక్షలకు లక్షలు నిధులు హెచ్చించి ఆర్టీసీ బస్టాండ్ లో మండల కేంద్రంలో ఏర్పాటు చేసి దానికి మరుగుదొడ్డు నిర్మించారు కానీ వినియోగంలోకి తీసుకురాకపోవడంతో అనేకమంది బస్టాండ్ కి వచ్చి పయే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే దీనిని వినియోగంలోకి తీసుకురావాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను శనివారం పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లను మూత్రశాలలను వినియోగం లోకి తీసుకువచ్చి ఆర్టీసీ బస్టాండ్లకు వచ్చేటువంటి ప్రయాణికులకు ఉపయోగించే విధంగా ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో ఉండబడిన బస్టాండ్ సెంటర్లో మూత్రశాలల లక్షల రూపాయలను హెచ్చించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించారు కాని వాటిని ఎందుకు వినియోగంలోకి తీసుకురావడం లేదని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారన్నారు ఇది ప్రజల కోసం నిర్మించారా లేక ఏదో పనిచేసే చేతులు దులుపుకుందామని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వివిధ రంగాల కార్యాలయాల ఆఫీసులకు వచ్చేవారు పోయేవారికి ఈ యొక్క మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే అధికారులు ప్రభుత్వం చొరవ చూపి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మల శ్రీనివాస్ దండం పెల్లి సైదులు పాల్గొన్నారు.


సంచార జాతుల రిజర్వేషన్ కై ఐక్యంగా పోరాడుదాం

టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పెండ్రాల రాందాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



సంచార జాతుల రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదామని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రామదాసు అన్నారు. భారత దేశ విముక్తి సంచార జాతుల 72 వ దినోత్సవం వేడుకను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పెంద్రాల రామదాసు మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల అవుతున్నా భారత దేశంలో విద్యా, పరంగా సామాజిక, పరంగా ఆర్థికపరంగా, అత్యంత వెనుకబడిన కులాలు ఏమైనా ఉన్నాయంటే బీసీ ఏ లో రాష్ట్రంలో వెనుకబడిన కులాలు సంచార జాతులేనని, గత పది సంవత్సరాలు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీ ఈ జాతులను పూర్తిగా విస్మరించిందన్నారు. 1871 బ్రిటిష్ గవర్నమెంట్ ఉంచబడిన డీనోట్రైట్ ట్రైప్స్ క్రిమినల్ యాక్ట్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదేనని, అదే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ కులాల పైన ఒక అధ్యయనం చేసిందని మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కులాల పైన ఒక అధ్యయనం చేసి ఈ సంచార జాతుల్లో ఉన్న కులాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఒక డిఎన్టీ హాస్టల్ ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలరు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్థానిక వార్డు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపంగి రామచంద్ర, ఆరెంద్రా వెంకటేశ్వర్లు, రాందాస్, గుంజె హన్మంతు, వల్లపు రాందాసు, ఉప్పలయ్యా, గోపి, వాడపల్లి, రవి, పెంద్ర రామ్ ప్రసాద్ కుమార్, బద్రి, అంకుష్, అజయ్, పాల్గొన్నారు.



కొనసాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసరం శనివారం మహబూబాబాద్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లను ప్రోగ్రాం అధికారులు సందర్శించడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళిదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో జ్వరాలు నమోదవుతున్న తీరు, అందులో ఎంతమందికి అడ్మిషన్ అవసరమవుతుందని, ప్లేట్లెట్ల సంఖ్య లక్ష లోపు ఉన్నవారి వివరాలు అదేవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షల తీరును సంబందిత అధికారులు సమీక్షించి పరిశీలించారు అన్నారు. ర్యాపిడ్ కిట్ లో పాజిటివ్ వచ్చినట్లయితే వారి నమూనాలను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ కు పంపించాలని అలాగే ప్రతిరోజు ఇన్ పేషెంట్ సదుపాయమున్న ఆసుపత్రుల యజమాన్యాలు నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఆసుపత్రుల్లో అడ్మిషన్ లో ఉన్న పేషెంట్లను ప్రోగ్రాం అధికారుల బందం పరిశీలించారు. రక్త పరీక్షల మరియు ఆసుపత్రులలో, పరీక్షలకు సంబంధించిన ఫీజు వివరాలను, స్థానిక భాషలో ఆసుపత్రి ఆవరణలో అందరికీ కనిపించే విదముగా ప్రదర్శించాలన్నారు. మరియు హాస్పిటల్స్ కి వస్తున్న డాక్టర్ల కన్సల్టేషన్ వివరాలను అందరికీ కనపడే విధంగా, సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ లేని వారికి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, చట్టరీత్యా చర్య తీసుకోబడుతుందని ఆయన తెలిపారు. ఇట్టి తనిఖీలో ప్రోగ్రాం అదికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్స్, కె.వి రాజు, పురుషోత్తమ్ సబ్ యూనిట్ ఆఫీసర్ రామకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్‌లో విజృంభిస్తున్న విషజ్వరాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మండలంలోని ఏ గ్రామంలో చూసినా జ్వరం, ఒళ్లునొప్పులతో జనం అల్లాడిపోతున్నారని, గ్రామ గ్రామాన మెడికల్ క్యాంపులు పెట్టాలని అని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని పెరుమళ్ళ సంకిస గ్రామంలో శనివారం సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ రావు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు మంచాన పడుతున్నారని, పల్లెనుంచి పట్నం వరకు ఇదే పరిస్థితి నెలకొందని,. వైద్యం కోసం ఆసుత్రులకు పరుగులు పెడుతున్నారన్నారు పల్లెల్లో పలు చోట్ల పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందన్నారు. దోమల దాడి కారణంగా డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వ్యాపిస్తుండటం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. మరోవైపు డెంగ్యూ ఫీవర్ పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు బాధితులను నిలువు దోపిడీ చేస్తున్నాయనిని ఆవేదన వ్యక్తం చేశారు తరుచూ కురుస్తున్న వర్షాలకు, మరోవైపు వేసవిని తలపించే ఎండలు వాతావరణంలో మార్పులు రావడంతో విష జ్వరాలు పెరిగిపోతున్నాయన్నారు.ప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే మేల్కొని వైద్య ఆరోగ్యశాఖ వారితో ప్రతి పల్లె దవఖానలో ప్రజలకు అన్ని టెస్టులు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వారికి మెరుగైన చికిత్స అందిస్తూ ప్రజలను కాపాడు కోవాలని లేనియెడల సీపీఐ(ఎం) పార్టీ తరపున ఉద్యమాలకు కూడా వెనుకాడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, మహబూబాబద్ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొబ్బ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దంచి కొట్టిన వాన..

చెరువులను తలపిస్తున్న మున్సిపల్ రోడ్లు

వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు

నవతెలంగాణ-తొర్రూరు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోరూర్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. శుక్రవారం రాత్రి, శనివారం కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీరు తో సైడ్ కాలువలు నిండి రోడ్లపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చాలాసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలో సైడ్ కాలువలు, సిసి రోడ్లు అసంపూర్తిగా ఉండడం వలన రోడ్లపైకి నీరు చేరింది. పట్టణంలోని పద్మశాలి బజారులో సైడ్ కాలువలు నుండి సిసి రోడ్లపైకి, ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. టీచర్స్ కాలనీ, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై నీరు చేరి వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డిసిసిబి బ్యాంకు ముందు, వెంకటేశ్వర టాకీస్ మెయిన్ రోడ్డు నుండి అర కిలోమీటర్ మేర వర్షపు నీరు జాతీయ రహదారిపై నిలిచాయి. ఎల్ వై ఆర్ గార్డెన్ రోడ్డు, మహబూబాబాద్ రోడ్డులో రెండు చెట్లు విరిగిపడ్డాయి. స్థానిక తాసిల్దార్ కార్యాలయం చుట్టూ వర్షపు నీరు చేరింది. వర్షాల వల్ల సిబ్బంది కార్యాలయానికి రాలేదు. స్థానిక ఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ నీరు చేరింది. రోడ్లు భవనాల శాఖ అతిథి గహంలో వర్షపు నీరు చేరింది. మండలంలో 58 చెరువులు ఉండగా 100 ఎకరాల పై సాగు ఉన్న నాలుగు పెద్ద చెరువులు, 100 ఎకరాల లోపు సాగు ఉన్న 16 చిన్న చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. తొర్రూరు పెద్ద చెరువుకు భారీగా వర్షపు నీరు చేరుకుంది. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని సమాచారం ఉన్నందున పాత ఇండ్లలో ఎవరు నివాసం ఉండవద్దని, అలుగు పోస్తున్న చెరువుల వద్ద ప్రజలు ఎవరు వెళ్ళవద్దని అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు.

జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



ఓపిఎస్ సాధన లక్ష్యంగా నేడు జిల్లా కేంద్రాలలో టీజీఈఏజేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎంపీసీపీఎస్ పాఠశాలలో సిపిఎస్, యుపిఎస్ వద్దు, ఓపిఎస్ ముద్దు అనే నినాదంతో నేడు(ఆదివారం) జిల్లా కేంద్రాలలో చేసే ధర్నాను విజవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక సమావేశంలో టిఎస్.సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ పాల్గొని మాట్లాడారు. మన దేశంలో సెప్టెంబర్ 1 నుండి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) రద్దు చేసి కొత్త పెన్షన్ విధానం (సిపిఎస్) అమలులోకి వచ్చిన రోజని, ఉద్యోగ ఉపాధ్యాయుల డబ్బును షేర్ మార్కెట్ లో పెట్టి ఉద్యోగుల జీవితాలతో ఆట ఆడుకోవడమేనని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చినట్టే వచ్చి మరో కొత్త విధానం (యుపిఎస్) ను తెర మీద తీసుకోరావడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కేవలం ఓపిఎస్ సాధనే లక్ష్యంగా నేడు సెప్టెంబర్ 1, టిజీఈఎజేఎసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో చేపట్టబోయే ర్యాలీ, ధర్నాలో మండల ఉద్యోగ, ఉపాధ్యాయులు విధిగా హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎస్.టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, టిఎస్.సిపిఎస్ఇయు నాయకులు రవీందర్ నాయక్, టిపిటిఎఫ్ నాయకులు లక్ష్మయ్య, టీఎస్.యుటిఎఫ్ నాయకులు బాలు, టిటిఎఫ్ నాయకులు రూప్ల, భావసింగ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ళ ను తనిఖీ చేసిన అధికార బృందం...!

నవతెలంగాణ- మరిపెడ



మహబూబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ కేంద్రం లో శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కాలేజీ గర్ల్స్ ను మండల రాపిడ్ రెస్పాన్స్ టీం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కష్ణ మూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ఎంపీడీఓ విజయ, మున్సిపల్ కమీషనర్ వెంకట స్వామి, ఎంపీఓ సోమ్లనాయక్, వార్డ్ ఆఫీసర్స్ గుర్రాల రాములు, మంగీలాల్ , ఏకలవ్యలు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. రాపిడ్ రెస్పాన్స్ టీం హాస్టల్ పరిసరాలు, బాత్రూం, కిచెన్,డైన్నింగ్ హల్, వాటర్ ప్లాంట్,స్టోర్ రూమ్ పరిశీలించారు. అదేవిదంగా స్టూడెంట్స్ కి ఆరోగ్య సమస్య లు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై పిల్లలకు అవగాహన కల్పించారు. జ్వరాలు ఏమైనా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సంప్రది%శీ%చాలని డాక్టర్ రవి తెలిపారు.అదేవిదంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అబ్బాయిపాలెం, వీరారం, బావోజీగూడెం,దేశ్య తండా, సెయింట్ ఆగష్టిన్ స్కూల్, గవర్నమెంట్ బీసీ హాస్టల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరం లో 270 మంది కి పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య,సూపెర్వైసోర్ ఆచార్యులు తరిణి, సరళ, శ్రీదేవి, చంద్రకళ పాల్గొన్నారు.

చెరువు కట్టపై చిత్తడిని తొలగించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ-బూరుగుమళ్ల చెరువు కట్టపై కల్లెడకు చెందిన ఓ రైతు తన మామిడి తోటలో 30ఏళ్ల క్రింద మామిడి చెట్లను తీసేసి, అట్టి చెట్ల మొట్లను గత పది రోజుల క్రితం చెరువు కట్టకు రెండు వైపులా పెద్దమ్మ గుడి నుంచి బైరంబోడు వరకు వేశాడు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి



వేళలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. చెరువు కట్ట గతంలో గండి పడే ప్రమాదం ఉండడంతో మరమ్మత్తులు నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కట్టకు ఏమైనా ప్రమాదం వాటిల్లితే... మామిడి మొట్లు పూర్తిగా అడ్డం వచ్చే ప్రమాదం ఉందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

కట్టం సాయి మరణం తీరని లోటు

యువజన కాంగ్రెస్ నాయకుడు దనసరి సూర్య

నవతెలంగాణ-ములుగు

పినపాక మండల జానంపేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కట్టం సాయి రోడ్డు ప్రమాదంలో మతి చెందడం తీరనిలోటని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తనయుడు ధనసరి సూర్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయి పార్థివదేహం వద్ద పులమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి మరణం తమకు తీరని లోటని, తమ కుటుంబ సభ్యుడిగా కలిసి ఉండేవాడని అన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మిడియా కో ఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ములుగు నియోజకవర్గ అధ్యక్ష అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్‌రావు, యూత్ కోశాధికారి అన్వేష్, మండల అధ్యక్షులు నరేందర్ పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని రూపొందించాలి

బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

నవతెలంగాణ-ములుగు

స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన వ్యవసాయ కూలీల బ్రతుకులు మారేది ఇంకెన్నడని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో వ్యవసాయ కార్మికుల బ్రతుకులు దుర్భరంగా మారాయని, ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం జిల్లా అధ్యక్షులు ఇంజం కొమరయ్య అధ్యక్షతన శనివారం జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర వ్యవసాయం కార్మిక చట్టాన్ని చేసి అమలు పరచాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి సంవత్సరంలో 200రోజులు పనులు కలిగించి రోజుకు 700కూలీ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఏటా ఇస్తామన్న రూ.12 వేలు, మహిళలకు ఇస్తామన్నా నెలకు రూ.2500 వెంటనే అమలుపరచాలన్నారు. ఇండ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఆరు లక్ష రూపాయలు అందించాలన్నారు. పోడు సాగు దారులందరికీ పట్టాలు ఇవ్వాలని , మాటలతోనే కాలయాపన చేయకుండా చేసిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు జరపాలని లేనిచో ప్రజా ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హె హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్‌చ సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్, రైతుసంఘం జిల్లా కన్వీనర్ యం డి, అంజద్ పాష, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య,వాసం రమేష్ ,కట్ల నరేష్ , కుక్కల రవి,చిడం సమ్మయ్య,వట్టం సమ్మయ్య,బక్కన్న ,తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్ష పదవికి తేజరాజు రాజీనామా

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీజేపీ మండల అధ్యక్ష పదవికి మద్దినేని తేజరాజు శనివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా తేజ రాజు మీడియాతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల అధ్యక్ష పదవిలో కొనసాగలేక పోతున్నానని, సామాన్య కార్యకర్తగా పార్టీకి తన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంకు అందజేశారు.

గణేష్ ఉత్సవ మండళ్ల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి

ఎస్సై బి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

పోలీసులు సూచించిన నిబంధనల మేరకు గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్ కుమార్ శనివారం సూచించారు.రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని, గణేష్ మండపాల నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

దీప్తికి తీన్మార్ మల్లన్న రూ.లక్ష ఆర్థికసాయం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన పారా అథ్లెటిక్ జీవంజీ దీప్తికి తీన్మార్ మల్లన్న టీం తరుపున లక్ష రూపాయల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు. తానే స్వయంగా దీప్తిని, ఆమె కుటుంబాన్ని కలిసి లక్ష రూపాయల చెక్కును అందజేస్తానని ప్రకటించారు. ప్రస్తుతం భారతదేశం తరుపున ప్రాతినిత్యం వహిస్తూ పారిస్‌లో జరుగుతున్న పారాఒలంపిక్స్‌లో పాల్గొంటుందని తల్లిదండ్రులు చెప్పారు. దీప్తి గురించి తీన్మార్ మల్లన్న దష్టికి నిన్న తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మల్లన్న దీప్తి కుటుంబ సభ్యుల గురించి ఆరా తీసి క్యూ న్యూస్ టీం ద్వారా దీప్తి తల్లి ధనలక్ష్మితో ఫోన్‌లో ఇంటర్వ్యూ చేసి వివరాలు తెలుసుకున్నారు. నేడు శనార్తి తెలంగాణ పత్రికలో ప్రత్యేక కథనం రూపంలో తీసుకొచ్చి ప్రపంచానికి దీప్తిని పరిచయం చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు దీప్తి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ తోనే ప్రజాపాలన కొనసాగిస్తుందని కట్ర్యాల గ్రామశాఖ అధ్యక్షుడు బండారి సతీష్‌గౌడ్ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామానికి చెందిన నిరుపేదలకు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిది పథకం కింద ఏడుగురు లబ్దిదారులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాంపెల్లి రవీందర్, మండల మహిళా నాయకురాలు తీగల సునీతగౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ పాల్గొన్నారు.

కొత్త సభ్యత్వాలు పాత పద్ధతిలో నిర్వహించాలి

నవతెలంగాణ-ములుగు

మత్స్యశాఖలో కొత్త సొసైటీలు, కొత్త సభ్యత్వాలు పాత పద్ధతిలో నిర్వహించాలనీ జిల్లా డిఎఫ్సిఎస్ చైర్మన్ సాదు రఘు అధికారులను కోరారు. ఈ సందర్భంగా రఘు శనివారం మాట్లాడుతూ 74 జీవో ప్రకారంగా కొత్త సొసైటీలు పాత పద్ధతిలో నిర్వహించాలనీ,నూతన సభ్యత్వాలు నూతన సొసైటీలు, మార్కెటింగ్ సొసైటీలకు మహిళ సంఘాల ఏర్పాటుకు జీవో 74 ప్రకారంగా జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా కోపరేటివ్ అధికారి, జిల్లా ఫిషరిష్ చైర్మన్‌ల సమక్షంలో వత్తి నైపుణ్య పరిక్షలు జరిపి ఉత్తీర్ణత అయిన వారికి జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో ప్రొసిడింగ్స్ ఇచ్చే విధానం ఉండేదని అన్నారు.ఈ సంవత్సరంలో 100శాతం సబ్సిడి చేపపిల్లలు, రొయ్యల పంపిణి వేగవంతం చేయాలని ఆయన కోరారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని సీతక్కకు వినతి

నవతెలంగాణ-ములుగు



సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ వర్తింపజేస్తూ ఈ ఉద్యోగుల జీవితాల్లో బంగారు బాటలు వేయాలని కోరుతూ శనివారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ములుగు ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్ నాయక్ మాట్లాడుతూ 2004 సంవత్సరం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలో ఉద్యోగాలు పొందిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించక (ఓపిఎస్) అనేక ఇబ్బందులు పడుతూ కనీసం పెన్షన్ లేనందున ఇంట్లో ఉన్న కుమారులు కూడా చూడలేని దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పాల్తీయా సారయ్య,ప్రధాన కార్యదర్శి కుమార్ పాడ్య,పోరిక సారయ్య, పోరిక రఘురాం, రమేష్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో ప్రజాజీవనం అతలాకుతలం



నవతెలంగాణ-గోవిందరావుపేట

అతి భారీ వర్షంతో మండల ప్రజానీకం అతలాకుతలం అయ్యారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మండలంలోని వాగులు, ఒర్రెలు వర్షపు నీటితో పొంగి ప్రవహించాయి. తాడువాయి పసర 163వ జాతీయ రహదారి పై భారీ వక్షాలు కూలడంతో ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది. జలగలంచ వాగు ప్రమాద ఉధతిని దాటి ప్రవహించింది. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రమాదాన్ని అంచనా వేస్తూ తగు జాగ్రత్తలు చేపడుతున్నారు. రెవెన్యూ సిబ్బంది కూడా అప్రమత్తమై వరద ప్రవాహాన్ని అంచన వేస్తూ ప్రజలను హెచ్చరిస్తూ అప్రమత్తంతో ఉన్నారు. జలగలంచ వాగు పొంగుతున్న నేపథ్యంలో అటు వెళ్లవలసిన వాహనాలను పోలీసులు పసర గ్రామంలో నిలిపివేశారు.



పొంగిపొర్లుతున్న మొండాలతోగు

నవతెలంగాణ-తాడ్వాయి

ఏజెన్సీలో వర్షం దంచి కొట్టింది. రెండు రోజుల నుండి వానలు బీభత్సం సష్టించాయి. శనివారం పస్రా-తాడ్వాయి మధ్యలో మొండాలతోగు పొంగిపొర్లుతుంది. దీంతో 163వ జాతీయ రహదారి రాకపోకలు బంద్ అయ్యాయి. పసర వైపు..ఇటు తాడ్వాయి వైపు వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పస్రా నుంచి తాడ్వాయి మీదుగా ఏటూరు నాగారం, మంగపేట్, వెళ్లే వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. దీంతో వెహికల్స్ ఎక్కడికక్కడే నిలిచిపోయాయి ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. పస్రా-మేడారం మీదుగా తాడువాయి రహదారి కూడా రోడ్డుపై చెట్లు పడి నానా ఇబ్బందులు ఏర్పడ్డాయి. మేడారం రహదారి కూడా ట్రాఫిక్ స్తంభించిపోయింది. గంటల తరబడి వాహనదారులు వేచి ఉన్నారు. స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి రంగ ప్రవేశం చేసి మేడారం వైపు రోడ్డుపై పడిన చెట్లను తొలగించి రహదారి క్లియర్ చేశారు.



పిడుగుపాటుకు పశువుల కాపరి దుర్మరణం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన పశువుల కాపరి పుట్ట మహేష్ (19) పిడుగుపాటుతో మృతి చెందాడు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన పుట్ట రమేష్ కుమారుడు, పుట్ట మహేష్, పుట్ట స్వరూప అనే తల్లి కొడుకులు రోజు మాదిరిగానే శనివారం పుట్ట మహేష్ గేదలు మేపుతున్నాడు. వర్షం కురుస్తుండటంతో చెట్టు కిందకు చేరుకున్నాడు. దీంతో పుట్ట మహేష్‌పై ఒక్కసారిగా పిడుగు పడటంతో ఛాతి భాగంలో మంటలు అంటుకొని అక్కడికక్కడే మృతి చెందాడు.



వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి కోరారు. శనివారం మేడారం జంపన్నవాగు ప్రవహిస్తుండడంతో, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని రెండ్రోజులు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జంపన్నవాగు పరిసర గ్రామాలైన మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్, వెంగళపూర్, గోనెపల్లి, పడిగాపూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూలిపోయే సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండరాదు అన్నారు. పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు. మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షానికి కొండపర్తి, కామారం ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డు అడ్డంగా చెట్లు పడితే వాటిని కూడా పోలీసులు వెంటనే తొలగించారు. ఆయన వెంట కానిస్టేబుల్‌లు పూజారి రమేష్, నాయుడు (వెంకట్), సాంబ తదితరులు ఉన్నారు.

గోవిందరావుపేట : రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున మండలంలోని ఆయా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పస్రా ఎస్సై కమలాకర్ పలు సూచనలు చేశారు. శనివారం మండలంలోని దయ్యాలవాగు గుండ్ల వాగు పరిసర గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వర్షాల వల్ల వాగులు, కాలువలు, చెరువులు ఉప్పొంగే అవకాశం ఉండటంతో ప్రజలు ఇండ్లలోనే ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లొద్దన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు.



కోతకు గురవుతున్న గౌరారం వాగు

ఆందోళన చెందుతున్న బోరు నరసాపురం గ్రామస్తులు

నవతెలంగాణ-మంగపేట

రెండ్రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గౌరారం వాగు ఉధతిగా ప్రవహిస్తుంది. వరద ఉధతికి వాగు ఒడ్డు కోతకు గురవుతు గ్రామ సమీపానికి చేరుకోవడంతో బోరు నరసాపురం గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఒడ్డు కోతకు గురవుతున్న విషయం తెలుసుకున్న ఇరిగేషన్ వర్క్ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు ప్రమోద్‌లు శనివారం వాగును పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు ఇరిగేషన్ అధికారులకు తమ గోడును వెళ్లబోసుకున్నారు. వాగు ఒడ్డు వెంబడి రివీట్‌మెంట్ నిర్మించకపోతే సమీప కాలంలో గ్రామం వాగులో కలిసి కొట్టుకు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి వీలైనంత త్వరగా రెవిట్మెంట్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కాగా గతంలోనే ఇరిగేషన్ ఉన్నతాధికారులు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి ఎస్టిమేషన్ వేసి సీసీకి పంపినట్లు వర్క్ ఇన్స్పెక్టర్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో పర్యటించిన సెర్ఫ్ రాష్ట్ర బృందం

లోకోస్‌తోనే పేద మహిళల డబ్బుకు భద్రత

మహిళా సంఘాల్లో దేశమంత ఇ అకౌంటింగ్ విధానం

లోకోస్ ట్రాన్సాక్షన్‌ను వేగవంతంగా పూర్తి చేయాలి

గామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) రాష్ట్ర డైరెక్టర్ నవీన్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) ఐబి డైరెక్టర్ నవీన్ కుమార్ బృందం శుక్ర, శనివారం రెండు రోజులపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని వివిధ ఇల్లంద కట్ర్యాల కొత్తపల్లి లేబర్తి గ్రామాల్లో పర్యటించారు. ఓరుగల్లు మహా సమైక్య ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా మహిళా సంఘాల లావాదేవీలను లోకోస్ యాప్ లో నమోదు ప్రక్రియను పరిశీలించారు. అంతేకాకుండా వరంగల్ జిల్లా డిఆర్డిఏ భవన సముదాయంలో అసంపూర్తిగా నిర్మితమైన ఓరుగల్లు మహా సమైక్య భవనాన్ని పరిశీలించారు. అనంతరం రాష్ట్ర బందం సభ్యులు మాట్లాడుతూ మహిళా సంఘాల్లో పేదల డబ్బుకు భద్రతా కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం లోకోస్ లోకమంతా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. లోగోస్ ట్రాన్సాక్షన్ (లావాదేవీలు) నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని



అన్ని గ్రామాల్లో ఈ నెల 24నుండి 31వరకు ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేడర్స్‌తో ఈ బుకింగ్ కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేట్టారు. గ్రామైక్య సంఘాల సహాయకులు సెర్ప్ ఉద్యోగుల సమన్వయ సహకారంతో లోకోస్ యాప్ ట్రాన్సాక్షన్ ఎంట్రీని వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ రెండు రోజుల పర్యటనలో వరంగల్ డిఆర్డిఓ కౌసల్యదేవి, స్టేట్ ప్రాజెక్టు మేనేజర్లు రవీంద్రరావు కర్బాకర్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్, నీలవేణి, అనిల్, ఓరుగల్లు మహా సమైక్య అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, హనుమకొండ, వరంగల్ ఏపీఎం లు వేణు, కోటి, వివో ఏలు ఆకుల స్రవంతి, శోభా, రమా, స్వప్న, సరిత, స్వరూప ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఈఎంటిలు, వివో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్

అత్యధిక కేసుల పరిష్కారానికి సహకరించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్విపి సూర్య చంద్రకళ

నవతెలంగాణ-ములుగు

సెప్టెంబర్ 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్విపి సూర్య చంద్రకళ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు సెప్టెంబర్ 28న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీస్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సమా వేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్విపి. సూర్య చంద్ర కళ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు



కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు, టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జే. సౌఖ్య, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, డి. రామమోహన్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్.పి రవి కిరణ్, బి శ్యామ్ ప్రసాద్,ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, ములుగు డిఎస్పి నలువాల రవీందర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలోని ప్రతీ ఉపాధ్యాయుడి సమస్య పరిష్కారానికి పిఆర్టియు సంఘం ముందుండి పని చేస్తుందని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీ పాల్‌రెడ్డి అన్నారు.ములుగు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ (జి) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏటూరు నాగారం మండల విద్యా శాఖ అధికారిగా పని చేస్తున్న అనంతుల సురేందర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 38ఏండ్ల ఉపాధ్యాయ వత్తిలో అనేక పదవుల్లో విశిష్ట సేవలు అందించిన అనంతుల సురేందర్ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో పలు సేవలు అందించారని కొనియాడారు. త్వరలోనే డీఏల విడుదల, మెరుగైన ఫిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటన ముఖ్యమంత్రి చే ఇప్పించే భాధ్యత పిఆర్టియు సంఘానిదే అని అన్నారు. సమావేశంలో పిఆర్టియు టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ ,అధ్యక్షులు కాసర్ల రమేష్,ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి ,జంగాలపల్లి ప్రధానో పాధ్యాయులు సామల శ్రీనివాస్, వివిధ సంఘాల బాధ్యులు ,వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సాహసం చేసి ప్రాణాలు కోల్పోవద్దు

-ఎస్సై సిహెచ్ రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

గత రాత్రి నుండి అధిక మోతాదులో మండలంలో వర్షం కురుస్తుంది. కాగా వర్ష ప్రభావానికి లో లెవెల్‌లో ఉండే రహదారులపై వరద ప్రవహించే అవకాశం ఉంటుందని, అలాంటి పరిస్థితులలో ప్రయాణికులు సాహసం చేసి వరద ప్రవాహాన్ని దాటి వెళ్లాలని ప్రయత్నిస్తే వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని ఎస్ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. వర్షాల వల్ల నాజీతండా గ్రామ సమీపంలో రహదారిపై వరద ఉప్పొంగింది. స్థానికులు అందించిన సమాచారంతో ఎస్సై ప్రమాద స్థలానికి చేరుకొని భారీ గేట్లు ఏర్పరిచి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అనంతరం కుష్లింగ్ సహకారంతో వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు.

అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో వర్షాల కారణంగా జరిగే ప్రమాదాలకు ప్రజలు గమనించి అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ కోరారు. ఆయా గ్రామాల వారీగా గ్రామ పార్టీ అధ్యక్షులు వారితో పాటు గ్రామాల వారీగా ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా వర్షాలు పడుతున్న సమయంలో చేపల వేటగాని పంట పొలాల వద్దకు గాని బావులు మోటార్ల వద్ద గాని వెళ్లొద్దనిసూచనలు చేశారు.పూరి గుడిసెల్లో నివసించే వాళ్లను ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ భవనాల్లో గాని తరలించే బాధ్యత అధికార యంత్రాంగం చేపడుతుందని ప్రభుత్వ అధికారులకు గ్రామంలో ఉన్న పార్టీ శ్రేణులు వారికి సహాయ సహకారాలు అందించాలని శ్రీనివాస్‌నాయక్ కోరారు.

కార్యకర్తల యోగక్షేమాలే ముఖ్యం

పోరిక గోవిందనాయక్

నవతెలంగాణ-మంగపేట

పార్టీ గెలుపు కోసం తపిస్తూ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల యోగక్షేమాలే తమకు ముఖ్యమని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. శనివారం మండలంలో పర్యటించిన ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న తిమ్మంపేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పూజారి సతీష్‌ను పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అక్కడి నుండి కమలాపురం చేరుకున్న ఆయన ఇటీవల అనారోగ్యంతో మరణించిన కోరికొప్పుల సత్యం దశదినకర్మకు హాజరై రూ.3వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం గోవింద నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు పని చేస్తూ కార్యకర్తలను రక్షించుకో వడమే తన ప్రధాన అజెండా అని అన్నారు. గడచిన ఆరు నెలల కాలంలో ప్రజా క్షేత్రంలో తిరుగుతూ ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా ఉంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగ్గడి అర్జున్ మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్ ఆదిరెడ్డి ములుగు మండల మాజీ ఆత్మ చైర్మన్ బై కానీ ఓదెలు పిఏసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు, కమలాపురం గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ రైతు కోఆర్డినేటర్ కోరి రాంబాబు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోరిక పద్తికి ఘన సన్మానం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక పద్తి ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అధికారిగా శనివారం పదవి విరమణ చేశారు. పద్తి ప్రస్తుతం హైదరాబాదులో అసిస్టెంట్ కమిషనర్ అండ్ కస్టమ్స్, ఎక్సైజ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేయగా హైదరాబాద్‌లో ఆయన తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం సెప్టెంబర్ 01, 2024 www.navatelangana.com

పెద్దవంగర ఎస్సైగా క్రాంతి కిరణ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-పెద్దవంగర:



పెద్దవంగర నూతన ఎస్సైగా క్రాంతి కిరణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన మహబూ బాబాద్ టౌన్, నెల్లికుదురు ఎస్సైగా పని చేశారు. ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న ఉపేందర్ ఇటీవల తొర్రూరు స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్య క్రమాలు, ఇసుక, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై లు విజయ రాజు, లక్ష్మీ రంగయ్య, పోలీస్ సిబ్బంది రాజారామ్, సుధాకర్, సంతోష్, ఈర్య నాయక్, మెషిన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

మండలంలోని పలు గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు గణపురం మండల కేంద్రానికి చెందిన అంకం యుగేందర్ గుండెపోటుతో మృతి చెందగా ఆయన పార్థవ దేహానికి నివాళులర్పించారు. అదేవిధంగా గాజర్ల రఘుపతి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవలే మృతి చెందిన దుర్గం మల్లయ్య కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



సమానత్వ భావం కలిగి ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల్లోని ప్రజలు కుల మతాలకు అతీతంగా సమానత్వం పాటిస్తూ కలిసి మెలిసి ఉండాలని ఎస్సై శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని జడలుపేట శివారు గాంధీనగర్ లో పౌరహక్కుల దినోత్సవంకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సైతో పాటు మండల రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇల్లు కావాలని వాటర్ సమస్య వుందని అధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దళితులపై దాడులు చేసిన దూషించిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటా మన్నారు. అందరూ సమాన భావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. అనంతరం రెవిన్యూ అధికారి ఆర్ ఐ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా దళితు లకు ఇండ్లు, భూములు అందేలా చర్యలు తీసుకుంటామని తెలి పారు. కార్యక్రమంలో రెవి న్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఇంటింటికి మొక్కల పంపిణీ

16వ వార్డ్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దాట్ల శ్రీనివాస్ 16వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో శనివారం రాంనగర్ సుభాష్ కాలనీలలో లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాట్ల శ్రీనివాస్ ఇంటింటికి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్పి మమత, టీఎల్ఎస్ఎఫ్ అధ్యక్షురాలు అనిత, వార్డ్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు బొల్లం కుమారస్వామి, ఉడుత యాకయ్య సముద్రాల అజయ్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ ఖాతాలపై క్యాంపెన్స్ మరియు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో శనివారం బిపిఎం టి శ్రావణి ఆధ్వర్యంలో పోస్టల్ శాఖలో వివిధ రకాల ఇన్సూరెన్స్ మరియు బాలిక సమద్ధి యోజన ఆర్ డి పొదుపు పథకాలపై క్యాంపెయిన్ నిర్వహిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రతి ఒకరికి పోస్టల్ డిపార్ట్మెంట్ లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూరారం బిపిఎం ఎం అలేఖ్య ముకునూరు బిపిఎం కే ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబ

రూ.1.85 లక్షల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో కాటారం మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన మతెన రామక్క అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకపోయారు. వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.85 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు. ఇందుకు బాధితురాలు కుటుంబం మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాటారంలో ఆటో డ్రైవర్స్ ధర్నా

సంఘీభావం ప్రకటించిన చల్లా

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని శనివారం కాటారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆందోళన, నిరసన,ధర్నా చేపట్టారు.ఆటో కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి బిజేపీ నాయకుడు చల్లా నారాయణరెడ్డి మద్దతు,సంపూర్ణ సంఘీభావం ప్రకటించి, టిఫర్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చల్లా మాట్లాడారు ఆటోలో గుర్తు తెలియని మహిళ వచ్చి కూర్చొని సారా పట్టుకోని ప్రయాణం చేస్తుండగా, ఆ మహిళ పై అనుమానం వచ్చి వెంటనే ఎక్సైజ్, అబ్కారి వారికీ ఇన్ఫర్మేషన్ ఇచ్చిన తర్వాత కూడా ఆ ఆటోని పట్టుకోని ఆటో సీజ్ చేసి, ఆటో డ్రైవర్ మీద అక్రమంగా కేసు బనాయించారని ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎస్పీ,డిప్యూటీ కమీషనర్ తో మాట్లాడడం జరిగిందన్నారు.ఎక్సైజ్ సిఐ అత్యుత్సాహం ప్రదర్శించి కేసు బనాయించారని ఎక్సైజ్ సిఐని వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 420 ఉచిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి కూర్చున్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్లకు తగిన మూల్యం నెల నెల అందిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు వాళ్ళ పొట్ట కొడుతున్నారని ఆరోపించారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ప్రజల మన్ననలు పొందే విధంగా ఉండాలి తప్పా, ప్రజలను బెదిరించే విధంగా కాదన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ బీజేపీ పార్టీ కన్వీనర్ మల్క మోహన్ రావు, బీజేపీ మండల అధ్యక్షుడు బండం మల్లా రెడ్డి , ఫిల్మ్ ఛాంబర్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి, సంపత్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, చీర్ల బాపు రెడ్డి, చల్లా మోహన్ రెడ్డి,డోలి అర్జయ్య, బండి రమేష్, వేణు నాయక్, లాకు నాయక్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా సన్మానం పొందిన ఎస్సై సంధ్యారాణికి సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పోలీసు శాఖలో ఉత్తమ సేవలు అందించిన భూపాలపల్లి ఎస్సై సంధ్యారాణి కి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంధ్యారాణి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూపాలపల్లి తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేత వస్త్రం మరియు మార్కండేయ మహర్షి మేమంటతో సత్కరించి పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను అందించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..సమాజంలో పద్మశాలి ఉద్యోగులు ఉన్నతంగా పనిచేస్తూ సమాజ సేవలో ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు. పదవి విరమణ పొందిన బిట్ల వెంకటేశ్వర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నేత వస్త్రం మరియు మార్కండేయ మహర్షి మెమెంటో తో పూలమాలవేసి సత్కరించి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు కుసుమ సుధాకర్, దుంపరాజు కార్యనిర్వాహక కార్యదర్శి శకుంతలాదేవి, దాసి విశ్వనాథం, కందగట్ల రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపి ఇంజనీర్‌కు నివాళులర్పించిన ఉద్యోగులు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో సివిల్ పవర్ హౌస్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కూచిపూడి నాగేంద్రం ఇటీవలే మృతి చెందగా శనివారం కేటిపిపీ ఉద్యోగులు నివాళు లర్పించారు. జెన్కోలో విధులు నిర్వహిస్తూ నాగేంద్రం మంచి పేరు పొందించు కున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా తెనాలి ప్రక్కన పెద్దపాడు గ్రామా నికి చెందిన నాగేంద్రం కెటిపిపి లో ఇంజనీరింగ్ గా ఉద్యోగం చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నాడని కొనియాడారు. కెటిపిపి సర్వీస్ బిల్డింగ్ లో మతుడు నాగేంద్రం చిత్రపటం ఏర్పాటు చేసి ఉద్యోగులు కార్మికులు నివాళులు అర్పించారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండల తహశీల్దార్ రవికుమార్

నవతెలంగాణ-మల్హర్‌రావు



రానున్న మూడు రోజుల్లో అనగా ఈ నెల 31 నుండి సెప్టెంబర్ 2 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలంలోని మానేరు పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు,రైతులు,మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు భూపాలపల్లి జిల్లాకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా కలెక్టర్ జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని చెరువుల యందు చేపలు పట్టుటకు వెళ్లకూడదని పశువుల కాపర్లు, పశువులను మేతకై అడవులకు వెళ్లకూడదని ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో మూడు రోజులు తహశీల్దార్ కార్యాలయము మండలము నందు అత్యవసర సేవలకై కాల్ సెంటర్ ఏర్పాటు చేయనైనది. సెల్ నెంబర్ 7995088372. కావున మండల ప్రజలు ఇట్టి వర్షాల యందు అప్రమత్తంగా సూచించారు.

విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మహాదేవపూర్, పలిమెల సిబ్బంది శనివారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్స్, ప్రతిరోజు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం వాటి పోషక విలువలు వివరించారు. అదేవిధంగా వర్షాకాలం సీజన్‌లో ప్రభలుతున్న సీజనల్ వ్యాధులు, మరియు కీటక జనిత వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా లాంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మసుకలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మాధవ్ బాగ్ క్లినిక్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

పంచకర్మ ఆయుర్వేద చికిత్స ద్వారా షుగర్ బీపీ గుండె నొప్పులకు శాశ్వత పరిష్కారం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హన్మకొండ రాంనగర్ లో నూతనంగా నిర్మించిన మాధవ్ బాగ్ క్లినిక్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తంగేడ ప్రేమ్ నందరావు డాక్టర్ సురేష్ జకోటియ, డాక్టర్ కిషన్, డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్ రఘు లు మాట్లాడుతూ షణ్ముఖ ఆయుర్వేద ఆయుర్వేద హెల్త్ కేర్ అనే సంస్థ మాధవ్ బాగ్ అనే ముంబై వారితో ఒప్పందం కుదుర్చుకొని తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా హనుమకొండ రాంనగర్ లో ఏర్పాటు చేశామని తెలిపారు. పంచకర్మ ఆయుర్వేద చికిత్స ద్వారా షుగరు, బీపీ, గుండె నొప్పులకు శాశ్వత పరిష్కార అందిస్తున్నామని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఇలాంటి చికిత్స మొదటిసారిగా హన్మకొండలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. మాధవ్ బర్గ్ మల్టీడిస్కప్లైనరీ క్రాడిక్ క్లినిక్, హాస్పిటల్ ద్వారా వరంగల్ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు దీర్ఘకాలంగా నయం కాని వ్యాధులను నయం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కార్పొరేటర్లు చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు ఫోరమ్ జిల్లా అధ్యక్షుడుగా ఉమ్మల్ల విజేందర్ ఎన్నిక

నవతెలంగాణ -భూపాలపల్లి టౌన్



కార్యదర్శులకు ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఉమ్మల్ల విజేందర్ ను ఎన్నుకున్నట్లు శంకర్ భూపాలపల్లి జిల్లాలో టీఎన్జీవో యూనియన్ టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ వెంకటరమణ తెలియజేశారు శనివారం జిల్లా కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరమ్ టిపిసిఎఫ్ కార్య వర్గం సమావేశం నూతన జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం టిఎన్జీవోస్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బురుగు రవి కార్యదర్శి దశరథ రామారావు ఆధ్వర్యంలో మాజీ జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు అధ్యక్షుడు రాజు టి పి ఎస్ సి ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ వెంకటరమణ పాల్గొని నూతన కమిటీ టి పి ఎస్ సి ఎఫ్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులుగా,ఉమ్మల్ల విజేందర్, కార్యదర్శిగా కన్నెబోయిన కుమారస్వామి, ట్రెజరర్ గా ఎన్ స్వప్న, అసోసియేట్ అధ్యక్షులుగా పి లింగయ్య, ఇతర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



నూతన గహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి నూతన గహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఈదురు గాలులతో కూడిన వర్షంతో విరిగిన 13 స్తంభాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఈదురు గాలులతో కూడిన వర్షంతో 13విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. శుక్రవారం రాత్రి నుండి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురియడంతో మండలంలోని శంకరం తండా, బాపునగర్, వాయిల్ తండాలలో 13 స్తంభాలు విరిగి నేలమట్ట మయ్యాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో విద్యుత్ ఏఈ జోగానంద్ విద్యుత్ సిబ్బందితో పునరుద్ధరణ పనులను చేపట్టారు. వాయిల్‌తండాలో పునరుద్ధరణ పనులు కొనసా గుతున్నాయని ఆయన తెలిపారు.

బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయకుమార్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూపాల్ పల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన పాముల రాజు విజయకుమార్‌ను నియ మిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రం అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు కోశాధికారి ఆర్కే దేశ్ముఖ్ కోశాధికారి మంత్రి సునీల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కిరాజు దుర్గాప్రసాద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కష్ణదాసు గోపాలరావు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవరపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ విజయ్‌కుమార్ కతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

ఉపాధిహామీ మస్టర్ల కొట్టివేతపై గ్రామసభలో మండిపాటు



నవతెలంగాణ-శాయంపేట

ఉపాధి హామీ సామాజిక తనిఖీ సభ్యులు నిర్వహించిన గ్రామసభలో మ స్టర్ల కొట్టివేతపై వాడీవేడిగా చర్చ కొనసాగింది. మండలంలోని ప్రగతి సిం గారం, సూర్య నాయక్ తండా గ్రామంలో శనివారం 2023-24 ఆర్థిక సంవ త్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై 15వసామాజిక తనిఖీ చేపట్టగా, తనిఖీ సభ్యులు గ్రామాలలో ఉపాధి పనులపై రికార్డులను పరిశీలించి, పను లపై విచారణ చేపట్టి, కూలీలతో మాట్లాడి ఆయా గ్రామసభలలో ఉపాధి పనులలో జరిగిన పొరపాట్లను చదివి వినిపించారు. సూర్య నాయక్‌తండా లో కూలీల మస్టర్ల కొట్టివేత పై తనిఖీ సభ్యులు చర్చ లేవనెత్తారు. ఈ గ్రా మ సభలో ఏపీవో కీర్తి అనిత, డిఆర్పి కిరణ్, ఎస్ఆర్పి నాగరాజు పాల్గొన్నారు.

మేకలు దొంగలించారని ఫిర్యాదు

నవతెలంగాణ-వేలేరు

ఇంటిముందు చావడిలో ఉన్న మేకలను గుర్తు తెలియని దుండగులు దొంగిలించిన సంఘటన మండలంలోని లోక్యతండాలో చోటు చేసుకుంది. శనివారం ఎస్సై సురేష్ విలేకరులతో మాట్లాడుతూ తండాకు చెందిన మురావత్ రాజు దంపతులు ఈనెల 28న అక్కన్నపేట మండలం చాపలతండలో ఒక పెళ్లి కార్యక్రమానికి వెళ్లి అదే రోజు రాత్రి 11 గంటలకు ఇంటికి వచ్చి నిద్రించారు. ఆరు బయట ఉన్న దొడ్డిలో ఆవులతో పాటు మేకలను కట్టేసి ఉండగా వాటిలో రెండు పెద్ద మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన మెంతన అంజయ్య అనారో గ్యంతో మరణించారు.శనివారం వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి పరామర్శిం చారు. వారితో పాటు అంబటి చొక్కరెడ్డి, ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వార కళ్యాణం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని సన్నిధానంలో శ్రావణమాసం పురస్కరించుకుని శనివారం వార కళ్యాణం వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అర్చకులు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణానంతరము అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ మోహన్, కె.మోహన్, అర్చకులు బి. రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీరంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక కళాకారుడు రవికి గద్దర్ అవార్డు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండల పరిధిలోని తాటికొండ గ్రామానికి చెందిన సామాజిక కళాకారుడు బూరుగు రవి గౌడ్ గద్దర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన ప్రతిభకు గుర్తింపుగా గిద్దెగళం గద్దర్ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశిం చేతుల మీదుగా అందుకోవడం గొప్ప అనుభూతిని కలిగించిందని అన్నారు. తనకు ప్రోత్సాహం అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

బాధితుడికి మాజీ వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండలంలోని తాటికొండ కు చెందిన కొరివి ఆంజనే యులు, అనంతపురం కీర్తన మరణించగా శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాలను ప రామర్శించి, ఆర్థికసాయంగా కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి సత్తయ్య, వెంక ట య్య, అంజయ్య, ఎదునూరి రమేష్, వెంకటేష్, ఉమ్మగోని రాజు, మారపాక రాములు, శ్రీనివాస్, బలిజ రాజు, అనిల్, నాగరాజు, యాకస్వామి, సంపత్ పాల్గొన్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వర్షానికి జోజిపేట సమీపంలో ఓ చెట్టు రోడ్డుపై విరిగి పడగా నర్సంపేట డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు బొజెర్వుకు వెళ్తున్న క్రమంలో రోడ్డు పక్కనుండి తీసుకెళ్లే క్రమంలో బస్సు అదుపు తప్పి బురదలో దిగబడిపోయింది. విషయం తెలుసుకున్న ఎస్సై గూడ అరుణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సాయంతో బస్సును బయటకు తీయించారు.

సర్వమతాల సమైక్యతకు ప్రతీక కాజీపేట దర్గా

- ఆకుపచ్చ దర్గాగా ప్రపంచ గుర్తింపు
- సెప్టెంబర్ 3 వరకు దర్గా ఉరుసు ఉత్సవాలు
- దేశ, విదేశాల నుంచి భక్తులు రాక
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు
- ఒకేసారి 7500 మందికి అన్నదానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట దర్గాలోని అఫ్జల్ బియాబాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ దర్గా సమైక్యతకు ప్రతిరూపంగా, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. క్రీస్తుశకం 1796లో దర్గా ప్రాంతానికి చెందిన సయ్యద్ గులామ్ మొహియుద్దీన్ దంపతులకు హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ జన్మించాడు. ఆయన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన దయాగుణం వల్ల అనేక మంది స్పూర్తిదాయక జీవితంగడిపారు. 1856లో హజరత్ భగవంతుడిలో లీనమైనట్టు చరిత్ర చెబుతోంది, హజరత్ షా బియాబానీ భక్తులు అప్పుడే దర్గాను నిర్మించి ఉర్సు ఉత్సవాలను మొదలెట్టారు, నేటికీ క్రమం తప్పకుండా ఉత్సవాలను నిర్వహిస్తుండడం విశేషం, వంశంలోని ఆరోతరానికి చెందిన హజరత్ ఫాజిల్ బియాబానీని రాజమండ్రి జాగీర్దార్కు దివా నా నియమించారు, కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి పంగ్గాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు, ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ రాజీపేటకు చేరారు, వీరిలో ఉన్న మత ఆసక్తిని గుర్తించిన నిజాం ప్రభువు కాజీపేట జాగీర్దార్ తోపాటు ఖాజీ అధికారాలను అప్పగించారు, అది ఖాజీపేట నగర నామకరణకు తోడ్పడిందని పెద్దలు తెలిపారు, వారి కుటుంబంలో జన్మించిన వ్యక్తి హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బీయాబానీ,

హజరత్ అఫ్జల్ బియాబానీ చరిత్ర ....

విశిష్ట వారసత్వలోని బియాబానీ వంశంలో జన్మించిన హజరత్ సయ్యద్ షా అఫుల్ బియాబానికి చిన్ననాటి నుండే భక్తి భావాలు అలవడ్డాయి, చిన్న వయసులో మిత్రులతో ఆటలాడుతూ తవ్విన గుంట నీళ్లతో నిండటం అందరిని ఆశ్చర్యపరిచింది, కొంతకాలం తర్వాత మహమ్మద్ ప్రవక్తకు భక్తునిగా మారి సండ్లాంజ్ గ్రంథాన్ని పార్సీ భాషలో రాశారు, ఆయన గ్రామాల్లో ఇస్లామ్ ప్రచారం చేస్తూ కాజీపేటకు చేరారు, ఉత్సవాల ప్రారంభం నుండి నేటి వరకు కోరిన కోరికలు తీర్చే దర్గాగా ప్రసిద్ధిగాంచి, వరంగల్ నగరంలోనే కాకుండా దేశం నలుమూలల నుండి భక్తులు ఉత్సవాలకు హాజరవుతారు, ప్రపంచంలోనే ఆకుపచ్చ దర్గాగా కాజీపేట అఫ్జల్ బీయాబానీ దర్గా ప్రసిద్ధిగాంచింది. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు 2024 సంవత్సరానికి గాను సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నారు. కాజీపేట హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా సమైక్యతకు, భారతీయ సంస్కృతికి మూలమైన భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా నిలుస్తోంది, ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రెండో నెల సఫర్ ప్రకారం దర్గా ఉత్సవాలు ప్రారంభమవుతాయి, దేశంలోనే కాజీపేట దర్గా మూడోవది, ప్రపంచంలో 7వ దర్గాగా ప్రసిద్ధి చెందింది, దేశ, విదేశాల నుంచి హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు మతస్తులతో పాటు కులమత భేదం లేకుండా లక్షలాది భక్తులు నేటినుంచి సెప్టెంబర్ 1, 2, 3వ తేదీ వరకు జరిగే దర్గా ఉత్సవాల్లో పాల్గొంటారని దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా తెలిపారు, ఇస్లాం ప్రకారం మహా పురుషులకు చెందిన దర్గా లకు మాత్రమే ఆకుపచ్చ రంగు వేస్తారనీ, ప్రపంచం లో ఆకుపచ్చ రంగుతో మదీనా, బాగ్దాద్, తర్వాత కాజీపేట దర్గా మాత్రమే ఉందని మతపెద్దలు చెబుతారు,హజ్రత్ సయ్యద్ షా అఫ్జలీ బియాబానీ మూల వంశీయులు ఇరాక్ కు చెందిన పూర్వీకులు, ముల్తాను చెందిన హజ్రత్ సయ్యద్ జియాఉద్దిన్ బియాబానీ రిఫాయి ఆల్-ఖాదీరి (1423 ఏ.డీ) బియాబానీ వంశ మూల పురుషుడు బియాబాని అంటే ఉర్దూ లో ఎడారి లేదా అడవి అని అర్థం,సందల్, ఉర్సు ఉత్సవం, బదావా ప్రత్యేకం దర్గా ఉత్సవాల్లో భాగంగా నేడు (శనివారం) గుసూ ల్ బియాబానీ సమాధిని రోజ్ వాటర్తో శుద్ధిచే స్తారు, 1వ తేదీన గంధం (సందల్) వేడుక ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తోంది, ఇరాక్ నుంచి తీసుకోచ్చిన గంధపు చెక్కల నుంచి ఖుస్రుపాషా కుటుం బీకులు బడేఘర్ వద్ద ప్రత్యేకంగా గంధంను తయారు చేస్తారు, రాత్రి 10 గంటల నుంచి అర్ధ రాత్రి 1గంట వరకు సందల్ ఉత్సవాల్లో ఖుస్రుపా షా పూర్వీకుల నుంచి ఆనవాయితీగా (సందల్ కా కటోరా) వెండి పాత్రలో గంధం లేపనంను, రోజ్ వాటర్ను మేళాతాళాలు, గుర్రాలు, భక్తుల కోలాహ లం మధ్య దర్గాకు ఊరేగింపుగా తీసుకు వస్తారు, రోజ్వాటర్తో బియాబానీ సమాధిని శుద్ధి చేసి గంధం లేపనంను పూసి, పూలమాలలు, పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలు ప్రారంభిస్తారు, 2వ తేదీన దర్గా ఉత్సవాలు, ఖవ్వాలి జరుగుతాయి, 3వ తేదీన బదావాలో పకీర్ల విన్యాసాలు, ముగింపు ఉంటాయి, వివిధ ప్రాంతాల నుంచి పకీర్లు తమదైన శైలీలో విన్యాసాలు ప్రదర్శిస్తారు,

వంట పాత్ర ప్రత్యేకం ...

దర్గా ఉత్సవాల్లో ఈ సారి భక్తుల కోసం లంగర్ హౌజ్లో 11 వందల కిలోల వంట పాత్రలో 7,500 మంది భక్తులకు ఒకేసారి భోజనం చేసే వంటపా త్రను ప్రత్యేక స్థలంలో ఏర్పాటు చేశారు. ఇరాక్ లో ఒకేసారి 1.70 లక్ష మందికి, ఇండియాలో అజ్మీర్ దర్గాలో ఒకేసారి 49,000ల మందికి అన్నం సిద్ధం చేసే సిస్టం ఉందన్నారు. కాజీపేట దర్గాలో ఈ సారి భక్తుల కోసం ప్రత్యేక మెటీరియల్ వంట పాత్రను ఏర్పాటు చేశారు.

దర్గా ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి ....

ఉత్సవాల్లో భాగంగా దర్గాకు విద్యుత్ కాంతులతో అలంకరించారు, రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సౌకర్యం, శానిటేషన్, భక్తుల రాక, బస, వైద్య శిబిరం, దర్గా రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లు అన్ని సిద్ధం చేశారు, మూడు రోజుల దర్గా ఉత్సవాల్లో దేశ, విదేశాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు రానున్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి అందజేత

సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య

నవతెలంగాణ-వరంగల్

ఆటో ప్రయాణిస్తూ సెల్ ఫోన్ పోగొట్టుకున్న యువతికి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య సెల్‌ఫోన్‌ను శనివారం అందజేశారు. ఇంజనీరింగ్ చదువుచున్న విద్యార్థిని తన సెల్ ఫోన్‌ను ఆటోలో పోగొట్టుకోవడంతో సదరు విద్యార్థిని వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సి సి.ఎస్ పోలీసులు సెల్ ఫోన్ ఆచూకీ కనుగొని సెల్ ఫోన్ యజమానురాలికి అందజేశారు. పోయిన సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేసినందుకు విద్యార్థిని పోలీసులకు కతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల కార్డెన్ అండ్‌సెర్చ్

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లిలో శనివారం వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 51730 రూపాయల విలువ కలిగిన ఐడి లిక్కర్ బాటిల్స్,నెంబర్ ప్లేట్లు,పేపర్స్ లేని 11ద్విచక్ర వాహనాలను పట్టుకుని సీజ్ చేసినట్లు ఏపీనీ అంబటి నర్సయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పేపర్స్ లేకుండా ఎలాంటి వాహనాలు కొనుగోలు చేయొద్దని, నిషేధిత అంబర్,గుట్కా ప్యాకెట్లు అమ్మకూడదని, బాల్య వివాహాలు నిషిద్ధమని, గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 9

మహబూబాబాద్

ఆదివారం సెప్టెంబర్ 01, 2024 www.navatelangana.com

నేడు సదరం స్లాట్ బుకింగ్
ఎంపీడీవో వేణుమాధవ్



నవతెలంగాణ-పెద్దవంగర:
వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం సదరం స్లాట్ బుకింగ్ నేడు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో వేణుమాధవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్ బుకింగ్ స్లాట్లు సెప్టెంబర్ 1 న మీ-సేవా ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. స్లాట్ బుక్ చేసుకున్నవారు సెప్టెంబర్ 4, 11, 18, 25 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే సదరం క్యాంపులకు హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ- ఇనుగుర్తి
మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన తృతీయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలంతా బోనాలతో బొడ్రాయి అమ్మవారి ప్రాంగణానికి తరలివచ్చి బోనాలు సమర్పించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద గ్రామంలోని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేకంగా అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన విశేష పూజలు వేద పండితులచే నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామదేవత ఆస్కారంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శోభన్‌బాబు-మాలతి దంపతులు, మండల రైతు కోఆర్డినేటర్ మలోత్ మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్య నాయక్, మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న, భూక్య సుమన్, మలిశెట్టి శోభన్ బాబు, తోట బుచ్చయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన టీచర్ బాలాజీకి ఘన సన్మానం



నవతెలంగాణ-గూడూరు
మండలంలోని సీతానగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్ములవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత తొమ్మిది 9 సంవత్సరాలుగా పనిచేసి బానోత్ బాలాజీ బదిలీపై వెళ్లగా గ్రామంలోని గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన చెప్పి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామంపెద్దమనిషి మైథం వెంకన్న, స్కూల్ చైర్మన్ కేదాసి అశోక్, వివో అధ్యక్షురాలు ఆకుల కౌసల్యలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-తొర్రూరు
తొర్రూరు పట్టణ కేంద్రాని కి చెందిన ఎండి అయుబ్‌కు అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న 2003-2004 బ్యాచ్ పదో తరగతి తోటి మిత్రులు అందరూ కలిసి వారి స్నేహితుడైన అయుబ్ కు ఓదార్పుతో పాటు ధైర్యం చెప్పి స్నేహితులు అందరూ కలిసి తమవంతుగా రూ.10,200 ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. తోటి స్నేహితులు మాట్లాడుతూ ఏ విషయం లో అయిన మేము స్వచ్ఛందంగా ముందుకు వస్తామని అయుబ్‌కు అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ యాకన్న గౌడ్, గాట్ల భరత్, గుంటుక వెంకటేష్, బషిపంగు కృష్ణ, జెట్టి శ్రీనివాస్, గంధం శంకర్, పెద్దగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులతో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సమావేశం



నవతెలంగాణ- కాశిబుగ్గ
మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి శనివారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఖరీదు దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వచ్చే మార్కెట్ సీజన్ దృష్టిలో ఉంచుకొని ఆన్‌లైన్ ద్వారా ఎక్స్పోర్ట్ పర్మిట్ జారీ చేసే అవకాశం ఉన్నందున ఖరీదుదారుల సలహాలు సూచనలు తీసుకున్నారు. అదేవిధంగా ఖరీదు దారులు కొనుగోలు చేసిన వివరాలు ప్రతినెల 10వ తేదీ లోపల పర్చేస్ రిటర్న్ ద్వారా మార్కెట్ కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలన్నారు. అనంతరం లక్ష్మీపురం లోని కూరగాయల పండ్ల, మార్కెట్ లను సందర్శించి అధికారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు రవికుమార్, మార్కెటింగ్ శాఖ అధికారులు శ్రీనివాస్, పద్మావతి, సురేఖ, నిర్మల, భాస్కర్, లా షరీఫ్ ఉద్యోగుల సంఘం నాయకులు అశోక్, జీవన్, రాము, అంజిత్ రావు, సుకన్య రాజేందర్ శ్యాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, వేద ప్రకాష్, సంపత్, వీరారావు, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజుల కొత్తపల్లి జీపీ సిబ్బందికి తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-నెల్లికుదురు
రాజుల కొత్తపెల్లి గ్రామంలోని శుక్రవారం సాయంత్రం ఆ గ్రామంలోని దోమలను నివారించుటలో భాగంగా పెట్రోల్,డీజిల్ కలిపి పాకింగ్ మిషన్‌లో పోసి విధుల మధ్యలో పొగ విడుచుటకు దోమలు నివారించుటకు కొట్టుకుంటూ వెళ్తుండగా ఆకస్మాత్తుగా మంటలు వచ్చి ఒక్కసారి మెషిన్ పేలడంతో మహమ్మద్ సుభాన్, తుళ్లఎల్లయ్య మిషన్ విడిచిపెట్టి పక్కకు జరిగి తన ప్రాణాలు కాపాడుకోవడం సంఘటన రాజుల కొత్తపల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కర్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బలం ఎల్లయ్య, సిబ్బంది మాట్లాడుతూ ఈ రాజుల కొత్త పెళ్లి గ్రామంలో దోమల నివారించేందుకు గ్రామంలోని అన్ని విధులలో పాకింగ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో మేము ఈ పని నిర్వహిస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా పగ్ మిషన్ నుండి మంటలు వచ్చి గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రాణాలను వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు ప్రాణాలతో చెలగాటం వాడే పనులు చెప్పే విధానం ప్రభుత్వం మానుకోవాలని తెలంగాణ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు



నవతెలంగాణ - రాయపర్తి
రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారక సంఘం కార్యాలయంలో రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అన్ని గ్రామాల రైతులు ఒకేసారి కాకుండా సమయానుకూలంగా వస్తే యూరియా బస్తాలు తప్పకుండా ఇస్తామని తెలిపారు. ప్రతిరోజు రెండు లారీల యూరియా బస్తాలను అన్ లోడ్ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు పుష్కలమైన యూరియా బస్తాలను అందించడానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. యూరియా బస్తాలకు వచ్చే రైతులు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఆయనతోపాటు ఎంపీడీఓ కిషన్, ఏఓ వీరభద్రం ఉన్నారు.

ఫ్యామిలీ గ్రూప్ ఇన్ రైతు భరోసా ప్రత్యేక యాప్ తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం:
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలో కొనసాగుతున్న ఫ్యామిలీ గ్రూప్ ఇన్ రైతు భరోసా ప్రత్యేక యాప్‌లో ఫోటో దిగే కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, మహబూబాద్ డివిజన్ ఏడీఏ శ్రీనివాసరావు, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్నలు ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. . ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రుణమాఫీ కాని రైతులతో మాట్లాడారు. రూ. రెండు లక్షల రుణమాఫీ కాని, రేషన్ కార్డు లేని వారి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రూ.రెండు లక్షల మాఫీ కాని రైతులు ఏవో లాగిన్‌లో ఉన్న రైతుల జాబితాలో పేర్లు ఉన్న వారికి సమాచారం ఒక రోజు ముందుగా ఫోన్ ద్వారా గాని లేదా ఏఈఓ ద్వారా సమాచారం ఇప్పించి ప్రత్యేక యాప్‌లో ఫోటో దిగడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ మరియన్న మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ, ఏఈవో తేజస్వి, రచన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లేని రైతులు ఫ్యామిలీ గ్రూపింగ్ చేసుకోవాలి



నవతెలంగాణ-గార్ల:
రుణమాఫీ పథకంలో భాగంగా రేషన్ కార్డులు లేని రైతులు గ్రూపింగ్ చేసుకోవాలని, అర్హులైన ప్రతి రైతులకు వ్యవసాయ అధికారులచే గ్రూపింగ్ చేయిస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా డిఏవో విజయనిర్మల అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రుణమాఫీ పథకంలో భాగంగా రేషన్ కార్డులు లేని రైతులకు గ్రూపింగ్ చేసే విధానాన్ని శనివారం పరిశీలించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 854 మంది రైతులు రేషన్ కార్డు లు లేని వారు ఉన్నారని, వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా, పట్టా పాస్‌బుక్‌లతో గ్రామాల వారిగా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌కు అవసరమైన ఎరువులు సంవృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దని చెప్పారు. రైతుల రసాయన ఎరువులను విచక్షణ రహితంగా వాడవద్దని, లాభసాటి పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉద్యానవన అధికారి మరియన్న, ఎడిఏ శ్రీనివాస్, ఎవో కె.రామారావు, ఎఈ వో లు కిరణ్, మేఘన, పూజిత తదితరులు ఉన్నారు.

హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి



నవతెలంగాణ-గార్ల:
ప్రభుత్వ భూముల పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని విశ్వ సమాజం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, వక్తలు ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని విశ్వ జంపాల న్యాయవాద కార్యాలయంలో జి.మురళి తారక్ అధ్యక్షతన జరిగిన విశ్వ సమాజం ఆధ్వర్యంలో హైడ్రాను స్వాగతిస్తూ శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములను, చెరువు భూములను, నాలాల భూములను, అధికారం అండతో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కులపై, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రమ నిర్మాణాలన్నింటిని వీలైనంత త్వరగా తొలగించి చెరువులు, కుంటలకు కబ్జాదారుల నుండి స్వేచ్ఛాయుత రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాదారులు స్వపక్షమైన విపక్షమైన వదలొద్దని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, వివిధ పార్టీ ల నాయకులు టి కృష్ణ, పానుగంటి రాధాకృష్ణ, ఎ.రాము తదితరులు ఉన్నారు.

దంచి కొట్టిన వాన..

గ్రామాలకు రాకపోకలు బంద్
భారీ వర్షంతో రైతుల్లో ఆనందోత్సహం



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్
శుక్రవారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తొర్రూర్ మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లి కంఠాయపాలెం గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. శనివారం ఉదయం భారీ వర్షంతో దంచి కొట్టింది. దీంతో గ్రామాల ప్రజలు ఇంటికే పరిమితమైనారు. ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు మూగజీవాలు మేతలేక అల్లాడిపోయాయి. గ్రామాల్లోని రైతులు గత కొన్ని రోజులుగా కొట్టిన ఎండలకు పంట పొలాలు ఎండిపోయి నేటి వానతో మళ్లీ చిగురుస్తున్నాయని ఆనందోత్సవం వ్యక్తం చేశారు కంఠాయపాలెం గ్రామానికి ప్రధాన రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో స్థానిక ఎస్సై జి.ఉపేందర్ వాగు దాటి ఎవరు వెళ్లకూడదని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

మండలంలో భారీ వర్షం..



జలమయమైన రోడ్లు..
నేలకొరిగిన స్తంభాలు, చెట్లు



నవతెలంగాణ-పెద్దవంగర:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో భారీ వర్షం కురుస్తుంది. శనివారం తెల్లవారుజాము నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు చెరువులు, వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి. మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలోని రోడ్లన్నీ వర్షపు నీరు జలమయమయ్యాయి. మోకాళ్ళ లోతు నీరు చేయడంతో ప్రజలు బయటికి రావాలంటే ఇబ్బంది పడుతున్నారు. పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు (తొర్రూరు) కు వెళ్లాక సెలవు ప్రకటించారు. దీంతో విద్యార్థులు తిరిగి ఇంటికి రావడానికి ఇబ్బందులు పడ్డారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..



నవతెంగాణ-వరంగల్
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఖానాపూర్ మండల్ అశోక్ నగర్ లోని కస్తూర్బా (కేజీబీవి) స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రంతో పాటు ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అశోక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల క్లాస్ రూమ్‌లు, వంట గదిలో ఉన్న, కూరగాయలు, ధాన్యం నిలువ గదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం నాణ్యత ప్రమాణాలు పరిశీలనకు ఫుడ్ ఇన్స్పెక్టర్ కు శాంపల్స్ పంపించాలని ఖానాపూర్ తహసీల్దార్ కిరణ్ కుమార్ కు ఆదేశాలు ఇచ్చారు.అశోక్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ తనిఖీలో భాగంగా ఆహారం నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం తో స్కూల్ హెడ్ మాస్టర్, అంగన్వాడి టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



రిటైర్డ్ ఉద్యోగి దస్తగిరి సేవలు మరవలేనివి
ఆయన మృతికి సంతాపం నివాళి

నవతెలంగాణ -మరిపెడ
మరిపెడ మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయు డబ్ల్యూజే(ఐజేయూ) జిల్లాకౌన్సిల్ సభ్యులు అక్తర్‌పాషా, టియు డబ్ల్యూజే(ఐజేయు) మరిపెడ మండల అధ్యక్షులు సత్తార్ పాషాల తండ్రి, రిటైర్డ్ ఉద్యోగి లైన్ మేన్ దస్తగిరి సేవలు మరువలేనివి అని టీయుడబ్ల్యూ జే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి దస్తగిరి మృతిచెందగా శనివారం మరిపెడలో దస్తగిరి మృతదేహం వద్ద నివాళలర్పించారు. ఈకార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయూ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ వారి వెంట టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గందసిరి రవి, జిల్లా సహాయకార్యదర్శి జిన్న లచ్చయ్య, కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రియాజ్ పాషా, టి యు డబ్ల్యూ జే (ఐ జేయూ) మండలకార్యదర్శి రాజేష్, యూనియన్ నాయకులు గోవర్ధన్, శ్రీశైలం, బోడ శ్రీను తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. దస్తగిరి కి నివాళులు అర్పించిన అనంతరం, పితృవియోగానికి గురైన జర్నలిస్టులు, యూనియన్ బాద్యులు అక్తర్ పాషా, సత్తార్ పాషా లతోపాటు వారి కుటుంబసభ్యులకు టియుడబ్ల్యూజే(ఐజేయూ) యూనియన్ పక్షాన ప్రగాఢసానుభూతిని తెలియపరిచారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ-కొత్తగూడ
మండలంలోని మొండ్రాయి గూడెం గ్రామపంచాయతీ చక్రల తండా లో కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శివ మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాపై అవగాహన



నతెలంగాణ-కొత్తగూడ
మండలంలోని యువకులకు స్థానిక ఎస్సై కుశ కుమార్ సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గంజాయి పై ప్రత్యేక నిఘా ఉందని, సమాచారం అందించే వారికి పారితోషికం ఇస్తామని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంపై వస్తున్న లింక్స్‌ను స్వీకరించవద్దని గంజాయి డ్రగ్స్ బారినపడి భవిష్యత్తును కోల్పోవద్దని సూచనలు చేశారు.

పదవి విరమణ అభినందన సభ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
కలెక్టరేట్లోని భూగర్భ జలాల శాఖలో హెల్పర్ గా పనిచేస్తున్న వదిగల యాదగిరి శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల అధికారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో చేసిన సేవలు ప్రజలు గుర్తుపెట్టుకుంటారన్నారు. యాదగిరి దాదా 34 సంవత్సరాలు భూగర్భ జల శాఖలో సేవలందించినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బందితో పాటు యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-దేవరుప్పుల
మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ మొట్టమొదటి సర్పంచ్ కొమ్మగళ్ల ఎల్లయ్య (70) గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో తుదిశ్వాస విడిచారు. శనివారం స్వగ్రామంలో ఎల్లయ్య భౌతిక దేహానికి బీఆర్ఎస్ నాయకులు గులాబీ వస్త్రం కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతరవి, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్,కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెళ్లి మహేష్,సీనియర్ నాయకులు ఎరువ రైఫిల్ రెడ్డి, దరగాని రాములు,కొళ యాదయ్య,జెర్రిపోతుల సాయిలు,పడమటింటి కొమురయ్య,కాశబోయిన నగేష్,బాషిపాక రాములు,అంజయ్య,కుమార్,కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

